# ఆశ్రమ పాఠశాలలపై ప్రభుత్వం ఫోకస్



16లో..

ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అభ్యున్నతిపై ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు జరిగాక అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి పాఠశాలలకు సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేసి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 24, జూన్ 2024 16 పేజీలు


## వరంగల్ రైతు డిక్లరేషన్ హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్

రాయపర్తి ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో.. 16లో..

## మాణిక్య పూర్‌లో అంబేద్కర్ ఆవిష్కరణ సభ



16లో..

- రాజ్యాంగంపైన మతాన్ని గెలువనివ్వద్దు
- త్వరలోనే మెగా డీఎస్సీ: మంత్రి పొన్నం
- బీసీకి సీఎం అవకాశం వస్తే మొదటి వ్యక్తి పొన్నం: జెడ్పీ చైర్మన్ సుధీర్







# భరతమాత ముద్దుబిడ్డ శ్యాంప్రసాద్ ముఖర్జీ




పరకాల, జూన్ 23, ప్రభాతవార్త

భారతదేశాన్ని విడగొట్టే 370 జీవోను వ్యతిరేకిస్తూ పోరాటం చేసి భారత సమాఖ్య విఘాతాన్ని అడ్డుకునే ప్రయత్నంలో ప్రాణాలు వదిలిన మహానాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ తెలిపారు. పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ నాడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను నేటీ ప్రధాని నరేంద్రమోడీ 370జీవోను రద్దు చేసి నెరవేర్చారని గుర్తు చేశారు. దేశం కోసం దేశ రక్షణ కోసం అనేకమైన సేవలు చేసినటువంటి గొప్ప మహానాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆయన అడుగుజాడల్లో, ఆశయాలను కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్ లాల్, ఓబిసి జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణచారి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్త రాజభద్రయ్య, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, జిల్లా నాయకులు బొజ్జపెల్లి సుభాష్, గాజుల సంపత్, బిజెపి నాయకులు చందుపట్ల రమణారెడ్డి, ఉపాధ్యక్షులు నాగేల్లి రంజిత్, బిజెపి నాయకులు దంచనాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, దామ సతీష్, సాదా మధుకర్, తాడిశెట్టి రజినీకాంత్, పండెల రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

# కురిసిన వర్షం అన్నదాతల హర్షం

పరకాల-ప్రభాతవార్త:



రైతుల ఎదురుచూపులకు శనివారం రాత్రి కురిసిన తొలకరి వర్షం వ్యవసాయ రైతులకు ఆనందాన్ని కలిగించింది. ఈ తొలకరి వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు తొలకరి వర్షం కురిసింది. ఇలాంటి తొలకరి వర్షం మరింతగా కురిస్తే వానాకాలం పంట సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని చర్చలు రైతుల్లో వ్యక్తం చేశారు. జూన్ మొదటి నుండి వర్షం కోసం రైతన్నలు ఎదురుచూస్తునే ఉన్నారు. ఇప్పటికే దుక్కులు దున్నడంతో పాటు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సిద్దంగా ఉంచారు. ఓ మోస్తారు వర్షం కురియడంతో వాతావరణం చల్లబడ్డట్లయింది. శనివారం రాత్రి కురిసిన వర్షం రైతన్నల ఎదురుచూపుకు తెరదించుతూ కొంతమేరకు ఆనందాన్ని కలిగించింది. అకాశమంతా మేఘావృతమై ఉండడంతో వర్షం జోరుగా కురిసే అవకాశం ఉన్నట్లు ఆకాశాన్ని బట్టి రైతన్నల ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇలాంటి అడపాదడప వర్షం కురిసిన రైతన్నలు పంట సాగును ప్రారంభిస్తారు.

# జర్నలిస్టులకు సన్మానం

వరంగల్, ప్రభాతవార్త:



టీయూడబ్ల్యూజే(ఐజేయు) తెలంగాణ రాష్ట్ర కమిటీలో చోటు సంపాదించుకున్న జర్నలిస్టులకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సియాసత్ పత్రిక సీనియర్ పాత్రికేయులు ఇస్మాయిల్ జబి ఆధ్వర్యంలో ఉర్సు దర్గా మాషుకే రబ్బాని పీఠాధిపతి ఉబేద్ బాబా ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర కమిటీలో ఎన్నికయిన వారిని సన్మానం చేశారు. సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఇటీవల ఖమ్మంలో నిర్వహించారు. ఈ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గాడిపెల్లి మధు, ఈసీ మెంబర్లు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పూలమాల, శాలువాతో బాబా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్యను ఉబేద్ బాబా తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం ఉబేద్ బాబాను రాష్ట్ర కమిటీ, ప్రెస్ క్లబ్ బాధ్యులు, యూనియన్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ మెంబర్ సంగోజు రవి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మంబర్ నయీమ్, పెరుమాండ్ల మధు, సాజిద్, ఎండీ. అమీర్, హుస్సేన్ పాషా, అమీర్, అక్రం, కలికోట శ్రీధర్, నయీం తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

**250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలి**

**ఉద్యమకారులు దుర్భర జీవితాలు గడుపుతున్నారు.**

**గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించింది**

**ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు బిక్షపతి**

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్**

ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :

ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డిలు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు కోరారు. అధికారం చేపట్టిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోవడంతో ఫలితం అనుభవించారని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చితే ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు. ఉద్యమకారుల వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా కానీ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తే ఆ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలాన్ని తప్పకుండా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# బిఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ నేతగా ఎంపి వద్దిరాజు

పోచమ్మ మైదాన్, జూన్ 23, ప్రభాతవార్త



రాజ్యసభ్యులు వద్దిరాజు రవిచంద్రను బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా పార్టీ అధినేత కేసిఆర్ నియమించారు. ఇటీవల ఆయన రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిసి వర్గానికి చెందిన ఎంపి రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా నియమించడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు, బిసిలతో పాటు అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు కేసిఆర్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ.. భారతదేశ యువతలో స్ఫూర్తి నింపినటువంటి మహనీయుడు ముఖర్జీ అని, అటువంటి దేశభక్తి కలిగిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు పాదరాజు ఉమాశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రాళ్ల బండి కృష్ణ చారి, రత్నపురం శ్రీవైలం, పట్టణ ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు యంజాల మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్‌ను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు


తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామ మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం చైర్మన్‌గా రెండవసారి ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా సుశ్రిత గ్రామీణ ఐవద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేల్పుపల్లి మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి గ్రామ పాడి రైతులకు సేవలు అందించడంతోపాటు రాబోవు కాలంలో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లా మదర్ డైరీ చైర్మన్‌గా ఉన్నత పదవిని అధిరోహించి రెండు ఉమ్మడి జిల్లాల పాడి రైతులను అభివృద్ధి పథంలో నడిపి మంచి గుర్తింపు పొందాలని కోరారు. పాడి రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

## -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, తదితర అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# గూడూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

## వాల్‌పోస్టర్లతో ఎంసిపిఐయు డిమాండ్

*గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, ప్రభుత్వం వెంటనే ఈ దిశగా చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు మండలశాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఈ డిమాండ్లతో ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆదివారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో సంభవించే అగ్నిప్రమాదాల వల్ల మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు నష్టపోతున్నారని, మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం లేనందున అటు నర్సంపేట, ఇటు మానుకోట నుండి ఫైరింజన్లు వచ్చే సరికే జరగాల్సిన నష్టం జరుగుతున్నదన్నారు. అదే విధంగా గూడూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేనందున ఈ మండలంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు డిగ్రీ చదువుల కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఈ సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి గూడూరులో అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, మండల కార్యదర్శి బందెల వీరస్వామి, నాయకులు బుచ్చిరామయ్య, రమేష్ పాల్గొన్నారు.



# వెంగంపేట శివారు అటవీభూముల జోలికి రావద్దు

*గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త*

మండలంలోని వెంగంపేట గ్రామ శివారులో గత కొన్నేళ్లుగా తాము కాపాడుకుంటూ వస్తున్న అటవీభూముల జోలికి ఎవరు వచ్చినా తాము ఊరుకునేది లేదని ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త కట్ల విష్ణు, మాజీ ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్యతో పాటు పలువురు ఆ గ్రామ ప్రజలు స్పష్టం చేసారు. చెట్ల నరికివేతకు గురైన అటవీ భూమిని ఆదివారం వారు పరిశీలించి మాట్లాడారు. ఈనెల 22న తమ గ్రామ శివారులో ఉన్న కంపార్ట్‌మెంట్ నంబర్ 1037లోని అటవీభూమిని ఆక్రమించుకునేందుకు కొంతమంది అక్రమంగా చెట్లను నరికి వేసారని, ఈ సమాచారం అందుకున్న అటవీ అధికారులు అక్కడికి చేరుకునేలోపే వారు పారిపోయారని అన్నారు. మండలానికి చెందిన ఓ పోలీస్ అధికారి ప్రోద్బలంతో ఆ గ్రామస్తులు చెట్ల నరికివేతకు పాల్పడినట్లు తెలిసిందని ఆరోపించారు. అది వారు సాగు చేసుకుంటున్న వ్యవసాయభూమిగా ప్రచారం చేసుకుంటున్నట్లు తెలిసిందన్నారు. ఈ అటవీభూమి పోడుకు గురికాకుండా ఇప్పటి వరకు తమ వెంగంపేట గ్రామస్తులు కాపాడుకోవడం జరుగుతున్నదని, ఇప్పుడు ఈ భూమిపై కన్నేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని అన్నారు. చెట్ల నరికివేత సంఘటనపై అటవీ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, రాఘవరెడ్డి, ఈర్య, లింగయ్య, వెంకన్న, యాదగిరి, భద్రు, ధంజ్య, ఉమ్లా, రవి, రమేష్ తదితరులు ఉన్నారు.



# రంగులు వెలిసిపోతున్న భవనాలు

*గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త*



అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల మౌళిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న ప్రస్తుత తరుణంలో ఓ గురుకుల విద్యాలయానికి చెందిన భవనాలు రంగు వెలిసిపోతున్న పరిస్థితిలో ఉన్నాయి. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాల, కళాశాలను నిర్వహిస్తున్నారు. ఈ గురుకులం కొరకు నిర్మించిన భవనసముదాయం ఇప్పుడు రంగులు వెలిసిపోతూ కనిపిస్తున్నది. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన క్రమంలో భవన సముదాయానికి రంగులు వేయించి అందంగా కనిపించేలా చేస్తే బాగుండునని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. తాజాగా ఈ గురుకుల విద్యాలయాన్ని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్ కూడా సందర్శించారు. అయితే గురుకులంలో పాడైపోయిన వాటర్ ప్లాంట్‌ను బాగు చేయించాలని, భవనానికి ఫ్లోరింగ్ పనులు చేయించాలని మాత్రం గురుకులం అధికారులు హుసేన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసారు. కాగా భవనసముదాయానికి రంగులు వెలిసిపోతున్న విషయాన్ని ఆరోజు అక్కడే ఉన్న ఎమ్మెల్యే శ్రీదేవి వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా ఈ గురుకులాన్ని కూడా అమ్మ ఆదర్శపాఠశాలల జాబితాలోకి తీసుకున్నారని, ఆ నిధులు మంజూరైతే భవనాలకు రంగులు వేసే అవకాశం ఉంటుందని చెప్పడం గమనార్హం. ఏది ఏమైనా కస్తూర్బా గురుకుల భవనాలకు కొత్తగా రంగులు వేయించడంతో పాటు ఏమైనా చిన్నచిన్న మరమ్మతుల పనులు ఉంటే చేయించాలని కూడా స్థానికులు కోరుతున్నారు.

# రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడికి సన్మానం

*కేసముద్రం, జూన్ 23, ప్రభాతవార్త*

కేసముద్రం మండల, మానుకోట డివిజన్ రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడు గొర్రె వెంకన్నను మండలానికి చెందిన రేషన్‌డీలర్లు ఘనంగా సన్మానించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో 23 సార్లు రక్తదానం చేసి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న గొర్రె వెంకన్నను అభినందిస్తూ మండల రేషన్ డీలర్లు ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి, తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు సోమిరెడ్డి, మానుకోట మండల అధ్యక్ష, కార్యదర్శులు రాంచందర్, రమేష్‌లతో పాటు జైపాల్‌రెడ్డి, మహ్మదలీ, వెంకట్రావు, రజిత, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# బిజెపి ఆధ్వర్యంలో శ్యాంముఖర్జీ వర్ధంతి

*గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త*



కాశ్మీర్ కొరకు ప్రాణత్యాగం చేసిన శ్యాంముఖర్జీ వర్ధంతిని బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈమేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప దేశభక్తుడైన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత కోసం నిరంతరం పరితంపించిన మహోన్నతుడని కొనియాడారు. కాశ్మీర్ ఈ దేశంలో అంతర్భాగమేనని చెప్పి ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చెలేగా అని పోరాడి కాశ్మీర్ సాధన కోసం తన ప్రాణాన్ని బలిదానపమిచ్చిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, చెల్పూరి శ్రీశైలం, గడిల రాజు, మేర్గు మల్లయ్య పాల్గొన్నారు.

# మా గ్రామానికి భగీరథ నీరు రావడం లేదు

*గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త*

వారం రోజులుగా తమ గ్రామానికి మిషన్ భగీరథ నీళ్ల సరఫరా కావడం లేదని మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దొరవారితిమ్మాపురం గ్రామం గూడూరు మండలంలో ఉండగా భగీరథ నీళ్లు మాత్రం సమీపంలో ఉన్న కొత్తగూడ మండలం కార్లాయి గ్రామం నుండి సరఫరా అవుతాయని తిమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు పెనక మహేందర్ తెలిపారు. గ్రామంలో పాఠశాల భవనం వద్ద నిర్మించిన భగీరథ ట్యాంకుకు నీరు ఎక్కించి గ్రామానికి సరఫరా చేసేవారని, అయితే వారం రోజులుగా భగీరథ నీళ్లు రావడం లేదని తెలిపారు. దీనికితోడు గ్రామంలో ఉన్న ఓ చేతిపంపు కూడా సక్రమంగా పని చేయక ఆ ప్రాంతంలోని కుటుంబాల వారు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే తమ గ్రామానికి భగీరథ నీళ్ల సరఫరాను పునరుద్ధరించి గ్రామస్తుల ఇబ్బందులను తొలిగించాలని మహేందర్ అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఇదిలా ఉండగా కార్లాయి నుండి తిమ్మాపురం వరకు ఉన్న పైపులైన్‌లో మార్గమధ్యంలో లీకేజీల కారణంగా నీటి సరఫరాలో ఇబ్బంది నెలకొందని భగీరథ అధికారులు తెలిపారు. వర్షాల కారణంగా పనులకు ఆటంకం ఏర్పడుతున్నదని సోమవారం నాటికల్లా సమస్య పరిష్కరిస్తామని ప్రభాతవార్తకు తెలిపారు.

# పాలీసెట్-24 సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం

*జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటిరోజు పాలీసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆదివారం ప్రారంభమైంది. సుమారుగా 150మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తిచేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్సయ్య తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియలో డాక్టర్ టి.వెంకటరెడ్డి, డాక్టర్ ఎ.రవీందర్‌నాయక్, వై.గణేష్, టి.కరుణాకర్, సిహెచ్.మోహన్, జి.కల్పన, ఎస్.ప్రసన్న, లక్ష్మీనమ, వై.కళావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు సీనియర్ సిటిజెన్ల బదిలీ వీడ్కోలు సన్మానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బదిలీపై వెళ్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషకు,ములుగు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి బదిలీపై వెళ్లిన జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) టిఎస్ దివాకర్‌లకు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరిచిన కలెక్టర్ బి.సత్యప్రసాద్‌లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ల,పెన్షనర్స్ అసోసియేషన్ల జిల్లా శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.శనివారం రాత్రి సుమంగళి గార్డెన్స్‌లో జరిగిన ఆత్మీయ సన్మాన మహోత్సవంలో ఆయా అసోసియేషన్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఒక సంవత్సరం 4 మాసాలు మాత్రమే జిల్లా కలెక్టర్ పనిచేసిన షేక్ యాస్మిన్ భాష ఆదర్శ ప్రజా కలెక్టర్‌గా ప్రజలు మన్ననలు పొందారన్నారు.అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక ఓటింగ్ శాతం పెంచారని,వయోవృద్ధుల చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసి కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిపారని కొనియాడారు.బవిష్యత్తులో షేక్ యాస్మిన్‌భాష రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించబడాలని దేవుణ్ణి కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ఉపాధ్యాక్షుడు పిసి హన్మంతరెడ్డి,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,పెన్షనర్ల జిల్లా ప్రదాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్,మహిళా కార్యదర్శి కరుణ,సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్ల జిల్లా ప్రతినిదులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సత్యంను పరామర్శించిన బండి సంజయ్



**చొప్పదండి ప్రభాతవార్త** కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంను ఆదివారం హైద్రాబాద్‌లోని అల్వాల్‌లో ఆయన నివాసంలో పరామర్శించారు. మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి ఆత్మహత్యకు పాల్పడగా ఆయన మేడిపల్లి సత్యంను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. మనోధైర్యంతో ఉండాలని సూచించారు. రూపాదేవి మృతి మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు.

# బదిలీపై వెళ్లిన కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను సన్మానించిన జగిత్యాల టిఎన్జీవోలు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన షేక్ యాస్మిన్ భాషను,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్‌ను జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఉద్యోగులు వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.స్థానిక సుమంగళి గార్డెన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ మాట్లాడుతూ ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా మెదలుతూ వారికి ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేవారని తెలుపుతూ వారికి టిఎన్జీవోల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుడుమజ్జి సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ మాట్లాడుతూ జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచడంలో టిఎన్జీవోల సేవలు మరువలేనివని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీంధర్, రాజేంధర్, సుగుణాకర్, మధుకర్, మహమూద్, సురేంధర్‌నాయక్, మమత, పవిత్ర, ఖాజీం, మురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు ప్రభుత్వాల కుట్ర



**- పార్టీలకు అతీతంగా సింగరేణిని కాపాడుకోవాలి**
**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విషయంలో రెండు ప్రభుత్వాల వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గ బ్లాకుల ప్రైవేటీకరణ టెండర్లకు మద్ధతు ఇవ్వడానికి ఢిల్లీకి వెళ్లడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. బొగ్గ బ్లాక్‌లకు వ్యతిరేకమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారం రాక ముందు ఒకలా అధికారం వచ్చిన తరువాత మరోలా మాట్లాడుతూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. సింగరేణి బ్లాకులు ప్రైవేట్ పరం కాకుండా సింగరేణి కార్మికులు ఏకమై ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రామగుండం పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ పరం చేయమని మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవ చేశారు. ఇప్పుడు బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించడంలో ఆంతర్యం ఏమిటనీ చందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బొగ్గు బ్లాక్‌లు వేలం కాకుండా పోరాడాలని సూచించారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఈ ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా సింగరేణి ప్రైవేట్‌పరం కాకుండా పోరాటం చేయాలని చందర్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, కుమ్మరి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, జావెద్ పాషా పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామిని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- రూ.2లక్షల రుణమాఫీతో రైతుల్లో సంతోషం - కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి రూ. 2లక్షల రుణమాఫీని అధికారంలోకి వచ్చిన 6నెలల్లో నేరవేర్చిందని మేనిఫెస్టో కమిటి చైర్మన్ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు చొరవతో రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం రూ. 2లక్షల రుణమాఫీ చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం పట్ల రాష్ట్రంలోని రైతు కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో ఆయన పాల్గొని పటాకలుపేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందలతో బాధపడుతున్న రైతులకు రూ2లక్షల రుణమాఫీ వారికుంటుంబాల్లో ఎంతో సంతోషం నింపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా రైతులను కాపాడుకుంటుందన్నారు. ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చేసిన వెంటనే సిద్దిపేట ఎమ్మెల్యే హారీష్‌రావు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్,




సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సదానందం, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లో కార్యదర్శులు జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, ఎస్సీసెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, బిసిసెల్ అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బురదమయమైన రోడ్డుతో ఇబ్బందులు

**- పట్టించుకోని ఆసుపత్రి అధికారులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలో వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆసుపత్రికి రోడ్డు కరువైంది. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆసుపత్రికి వెళ్లే మార్గం పూర్తిగా బురదమయంగా మారడంతో... నడవటానికి కూడా వీలు లేకుండా తయారైంది. డయాలసిస్ పేషంట్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. అసలే నడవలేని వారికి... లోపలికి ఆటోలు రావాలంటే ఆ బురద రోడ్డులో రాలేమంటున్నారు. నడుస్తూ వెళ్లినా వారు బురదలో జారిపడి గాయాలు అయిన సంఘటనలు ఉన్నాయి. అసలే డయాలసిస్ చేయించుకునే పేషంట్లు, బురద రోడ్డుతో రాలేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



# ఘనంగా ఒలింఫిక్స్ దినోత్సవం

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ఒలింఫిక్స్ డే సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో ఒలింఫిక్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆదివారం వివేకానంద విగ్రహం నుండి ప్రారంభమైన ర్యాలీని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా శాస్త్రీ విగ్రహం వరకు ప్రధాన రహదారుల మీదుగా టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి సుంచు అశోక్ మాట్లాడుతూ ఒలింఫిక్స్ డే సందర్భంగా ప్రపంచ దేశాలు కూడా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని, మన భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఎంతైనా అవసరం అని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల విద్యార్థులను క్రీడలపై దృష్టి సారించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల తల్లిదండ్రులు అందరూ కూడా ఆలోచించి క్రీడారంగం పట్ల దృష్టి సారిస్తే విద్యార్థులు చిన్నతనము నుండి క్రీడలలో శారీరక దృఢత్వం పెరుగుతుందని, మానసిక ఉల్లాసంగా విద్యార్థులు చక్కటి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు రాందాస్, కార్తీక్, ఫిజికల్ డైరెక్టర్ రవీందర్, మాజీ ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## 2 లక్షల రుణమాఫీ ప్రకటనతో బీర్‌పూర్ మండల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

## మండల పరిషత్ అధ్యక్షులు మాసర్తి రమేష్

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ప్రకటనతో హర్షం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ఎంపిపి మాసర్తి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇతర మంత్రుల సూచన మేరకు మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి తీసుకున్నటువంటి నిర్ణయాన్ని అనుగుణంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని నెరవేరుస్తున్నందుకు బీర్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు హర్షాతిరేకాలుగా ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత 10 సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి ఉండి కూడా కనీసం 1 లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదని అన్నారు.రైతు రుణమాఫీ ప్రకటనలో తన వంతుగా భాగస్వామ్యమైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీర్‌పూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు,రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలీస్ పథకాలకు ఎంపికైన జిల్లా పోలీసులు

## అభినందించిన ఎస్పీ అశోక్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*









పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలను జిల్లా పోలీసులు అందుకొనున్నారు.పోలీస్ పతకాలను ఎంపిక అయినవారిని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు అందుకోనున్న పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.కోరుట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై అలీమొద్దిన్ (ఉత్తమ సేవ పథకం) జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి నసీర్ ఖాన్ (ఉత్తమ సేవా పథకం),కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న డబ్ల్యూహెచ్‌సి రాజశ్రీ (సేవా పథకం),డిసిఆర్‌బి జగిత్యాల విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి రాజేంద్రప్రకాష్ (సేవా పథకం), రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి గంగారాం (సవా పథకం) రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి సత్తయ్య (సేవా పథకం) ఎంపికైనారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మనకెంత మంది మిత్రులున్న చిన్ననాటి మిత్రుల స్నేహమే గొప్పదని నిరూపిస్తున్న పొలాస హైస్కూల్ విద్యార్థులు.1997-98 సంవత్సరంలో జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస హై స్కూల్‌లో అప్పటి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌కె బంకెట్ హాల్‌లో వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా గురువులను సన్మానించడం వారి దీవెనలు తీసుకుంటూ ఆడ,మగ తేడా లేకుండా చిన్న పిల్లలలాగా ఆటపాటలతో ఆహ్లాదకరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు,వారికి చదువు నేర్పిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 25న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*ధర్మపురి,ప్రభాతవార్త :*

ధర్మపురి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25న నిర్వహిం చడం జరుగుతుందని ఎంపిడివో రవీంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఎంపిపి చిట్టిబాబు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో ఆయన తెలిపారు.ఈ సమావేశానికి సభ్యులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



వారంతా చిన్ననాటి స్నేహితులు.ఒకేచోట చదువుకున్నారు.పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగులు స్థిరపడగా,మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ఉన్నత పాఠశాల 1990-91 లోని పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్‌లోని ఆహా రెస్టారెంట్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి,ఆత్మీయ పలకరింపు ఆ లింగన నడమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.ఇతర కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆజీద్ రషీద్,సాన వినోద్, నరేష్, శరత్, రాజశేఖర్, రామ్మోహన్, మల్లేశం, హరీష్, వసీ,కాశీనాథం,నాదీమ్,గాజుల మహేష్, వేణుగోపాల్, సత్యం, సాజీద్,గంప శ్రీనివాస్, గంగాధర్,గోపాల్ వెంకన్న, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనాథ్, సంతోష్,కళాధర్, సట్ల శ్రీనివాస్,గోలి శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్, నరహరి, మోసిన్,రాజ రఘునందన చారి, సతీష్, కళాధర్, బద్రి నరేష్,ఎ ాారీష్,సతీష్, రంగారావు ,మల్లేశం, కాశీనాథ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో క్రీడ పోటీలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల స్థాయి క్రీడల పోటీలు పాఠశాల ఎంపిక పోటీలు జెడ్పిహెచ్ఎస్ బీర్‌పూర్ పాఠశాలలో తేది 25.06.2024 మంగళవారం రోజున జరుగుతాయని మండల విద్యాధికారి వాసం భీమయ్య తెలిపారు.ఇందలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు 4వ తరగతి చదువుతూ ఉండాలి.వయస్సు 8 సంవత్సరాలు తేది 1.09.2015 నుండి 31.08.2016 మధ్య జన్మించిఉండాలి.30 మీటర్స్ ఫ్లేయింగ్ స్టార్ట్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,6న10 షటిల్ రన్,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,కెజి మెడిసిన్ బాల్పుట్,800 మీటర్స్ రన్ విద్యార్థులు తీసుకురావాల్సినవి.ఆధార్‌కార్డు ఒరిజినల్,బోనాఫైడ్,స్టడీ సర్టిపికేట్ చదువుతున్న పాఠశాల నుండి విద్యార్థి పుట్టిన తేది సర్టిపికేట్ 1.9.2015 నుండి 31.08.2016 మధ్య ఉండాలి,ప్రొగ్రెస్ రిపోర్ట్స్ ఆఫ్ థర్డ్ క్లాస్,10 పాస్పోర్ట్స్ సైజ్ ఫోటోస్ కలర్ ,క్యాస్ట్ లేదా కమ్యూనిటీ సర్టిఫికేట్ ఆటలలో పాల్గొనే విద్యార్థులు సంప్రదించాల్సిన ఫోన్‌నెంబర్లు కన్వీనర్ సిహెచ్ లక్ష్మణ్ పిడి సెల్ నెంబర్9866991606 ,పిజి మంజుల ధరణి సెల్ నెంబర్ 9573385169 బేర రవి సెల్ నెంబర్ 9912291927.




# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



పాత్రికేయ వృత్తిలో ప్రజలకు సేవలందిస్తూ ఎల్‌బి పూర్తిచేసి లాయర్ వృత్తిలో నూతనంగా అడుగిడిన గొల్లపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం చేసిన పాత్రికేయులు.గొల్లపల్లి మండల శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బొల్లె రాజన్న పాత్రికేయ వృత్తిలో ఉంటూ లా కంప్లీట్ చేసి న్యాయవాద వృత్తిలో అడుగిడుతున్న సందర్భంగా వారికి గొల్లపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాజన్న న్యాయవాద వృత్తిలో అడిగిడటం సంతోషకరమైన విషయం అని న్యాయవాద వృత్తిలో కూడా ప్రజలకు సేవలందిస్తూ అందరి మన్ననలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటపెల్లి తిరుపతి,అంకం భూమయ్య,జంగిలి సత్యం,సజ్జనపు జనార్థన్,మద్దెల గోవర్ధన్,జెల్ల అనిల్‌యాదవ్,కాల్వ శ్రీనివాస్,మద్దూరి నవీన్,జేరిపోతుల అనిల్,మహేంధర్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘ అభివృద్ధి పనులకు భూమిపూజ

## మున్నూరుకాపుల అభివృద్ధికి కృషి

## జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మున్నూరుకాపుల అభివృద్ధి కృషి చేస్తానని జెడ్పి చైర్మన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు సంఘం పట్టణ మండపానికి అభివృద్ధి పనుల నిర్మాణం కోసం రూ.50 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆదివారం రోజున భూమిపూజ చేసిన జిల్లా జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్.మున్నూరుకాపు కళ్యాణ మండపానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసిన జిల్లా జెడ్పి చైర్మన్ దావ వసంత కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించిన మున్నూరుకాపు కుల సంఘ సభ్యులు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు,వొడ్నాల రాజశేఖర్‌రావు,ప్రదాన కార్యదర్శి చిట్ల రమణ,లైశెట్టి వెంకన్న, న్యాయవాది శ్రీరాములు,హరి అశోక్‌కుమార్,గోపు రాజారెడ్డి, పడాల తిరుపతి,బండారి విజయ్,కొలగాని మధుసూదన్, పుప్పాల అశోక్,చీటి లక్ష్మి నారాయణ,లైశెట్టి నారాయణ,లైశెట్టి శేఖర్,చిట్ల అంజన్న, అయ్యోరి సుధాకర్,కూతురు శేఖర్,తీగెల అశోక్,తీగెల వెంకన్న,సంగి శేఖర్, సౌళ్ల భీమన్న,భూపతిపూర్ లక్ష్మినారాయణ,మార్గం నరేష్, మల్లాపూర్ మండల అధ్యక్షుడు ముత్యాల శంకర్,గజ్జి శ్రీనివాస్,కోరుట్ల మండలం అధ్యక్షుడు నత్తిరాజ్‌కుమార్,వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అధ్యక్ష,కార్యవర్గం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో నవమ వార్షికోత్సవ వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని చింతలవాడలో గల శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో నవమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొనిరెండవ రోజు సామూహిక కుంకుమార్చన పట్టణ పురోహితులు పాలెపు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్థాపిత దేవత పూజ సహస్ర కళాశాలకు అభిషేకం, రుద్ర ఛండీహోమం, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంధం గంగాధర్, నూనె పోశెట్టి, నూనె రాములు, నీరుగొండ మల్లయ్య, నారాయణ, వీర్నాల ఇస్తారి, చిత్తారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ట్యాంకర్‌తో అక్రమ డీజిల్, పెట్రోల్ దందా...?

-మొబైల్ ట్యాంకర్లో డీజిల్, పెట్రోల్ అమ్మకాలకు అనుమతులు ఉన్నాయా...?
-సివిల్ సప్లై అధికారుల మౌనం వెనుక అంతరార్థం ఏమిటి..?
-మన్యంలో మితిమీరుతున్న అక్రమ డీజిల్ దందా ఆపేదెవ్వరు



**ములుగు క్రైమ్,(ప్రభాతవార్త):** ములుగు జిల్లాలో కొద్ది సంవత్సరాలుగా డీజిల్, పెట్రోల్ అక్రమ దందాకు తెర లేపారు. ఏటూరునాగారం, తాడువాయి ప్రధాన రహదారిపై ఉనన పెట్రోల్ బంకు, ఏటూరునాగారం పూసురు బ్రిడ్జి రహదారిపై ఉన్న పెట్రోల్ బంకు నుండి బహిరంగంగా యదేచ్ఛగా డీజిల్, పెట్రోల్ ఒక మొబైల్ ట్యాంకర్ వాహనంలో డోర్ డెలివరీ చేస్తూ ఏజెన్సీ చట్టాలు, సివిల్ సప్లై నియమ నిబంధనలు పాతర పెట్టి ప్రతి నెల లక్షల రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారు. ఈ అక్రమ దందా అంతా అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు, కొందరు పెట్రోల్ బంక్ యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహజవనరులకు పుట్టినిల్లు అయిన ములుగు జిల్లాలో ఎర్ర మట్టి, గ్రావెల్, ఇసుక వంటి ఖనిజాలు విస్తారంగా ఉన్నాయి. వీటి తరలింపుకు కొన్ని మాఫియా ముఠాలు ఒక గ్రూపుగా ఏర్పడ్డాయి. సులువుగా డబ్బు సంపాదించవచ్చు అనే ఆలోచనతో కొందరు వీరితో చేతులు కలిపారు. ఎర్రమట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకాలకు భారీ యంత్రాల సాయం పెద్ద ఎత్తున అవసరం. వీటికి డీజిల్ కూడా పెద్ద ఎత్తున అవసరం ఉంటుంది.

-నిబంధనలకు విరుద్ధంగా డీజిల్, పెట్రోల్ అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవు

-జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రామ్ పతి నాయక్



ములుగు జిల్లాలో మొబైల్ ట్యాంకర్ల ద్వారా డీజిల్, పెట్రోల్ అమ్మకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజిల్, పెట్రోల్ మొబైల్ ట్యాంకర్ల ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అమ్మకాలు సాగిస్తే, ఆ వాహనాన్ని సీజ్ చేస్తాం. మొబైల్ ట్యాంకర్ల ద్వారా ప్రభుత్వ అనుమతులు లేకుండా డీజిల్, పెట్రోల్ అమ్మకాలు చట్టరీత్యా నేరం.

# రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం

గతంలో కాంగ్రెస్ పాలనలో లక్ష రుణ మాఫీ
ప్రస్తుత ప్రభుత్వం ఏక కాలంలో 2 లక్షలు మాఫీ
కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి.రాజేందర్ గౌడ్
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు
కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు రాజేందర్ గౌడ్,
వంగ రవియాదవ్, పల్లె జయపాల్ రెడ్డి, ఎండీ. చాంద్ పాషా

**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :** ఏక కాలంలో రైతుల పంట రుణమాఫీ రూ. 2 లక్షలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసి రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆదేశాలను జారీ చేసినందున ములుగు జిల్లా రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు కాంగ్రెస్ కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో రాజేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఏక కాలంలో రూ. 1 లక్ష పంట రుణమాఫీ చేసి కష్టకాలంలో ఉన్న రైతులను ఆదుకున్నాడని ఆయన తెలిపారు. అదే కోవలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నారు. ఆరు గ్యారంటీల స్కీములు, ఇప్పుడు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల వరకు పంట రుణ మాఫీ చేయడం రైతులకు మేలు



జరుగుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు కట్టించి, కరకట్టలు నిర్మించి, వర్షపు నీటిని నిలువ చేసేందుకు కుంటలు తవ్వించడం, బోర్లు వేయించడం, పంట రుణాలు అందించడం, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి నిరుపేదలను ఆదుకున్నామని ఆయన వివరించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల సమస్యలు తీర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలు ముందున్నారని అన్నారు. అందులో భాగంగానే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల విషయంలో తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయించడం, తడిసి రంగు మారిన ధాన్యంను సైతం ప్రభుత్వ ఆదేశాలతో కొనుగోలు చేసి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా, రాష్ట్ర, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో ప్రజల సమస్యలు తెలుసుకునే దిశగా ఆదివారం ఏటూరు నాగారం మండలంలోని గోగుపల్లి గ్రామంను ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ ఎస్‌కే.తాజుద్దీన్‌లు సందర్శించారు. గోగుపల్లి ప్రజలతో మాట్లాడిన సీఐ, ఎస్ఐ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వారు ప్రధనంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలు

**ఏటూరునాగారం రూరల్,(ప్రభాతవార్త):**



మండలంలోని చిన్నబోయినపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ ఎస్‌కే తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ పరిశీలించి, అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు. ఈ సందర్భంగా వారు ప్రయాణికులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ... మహాప్రాణదానం !

-మంగపేట జ్వల ట్రస్ట్ పేదల కోసం ఇంకా ఎన్నో చేయాలి
-బీరెల్లి, దామెరవాయి యువకుల ఔదార్యం గొప్పది
-తాడ్వాయి ఎస్సై సేవా భావం, ప్రోత్సహం అభినందనీయం

**మేడారం, (ప్రభాతవార్త) :** మారుమూల గ్రామాలలో సేవా భావాన్ని పెంపొందించుటకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించాలని మంగపేటకు చెందిన జ్వాలా ట్రస్ట్ నిర్వహించింది. ఈ క్రమంలో తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిని సలహా తీసుకున్నారు. తాడ్వాయి మండలం మారుమూల ప్రాంతం అయిన దామెరవాయి గ్రామాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తే బాగుంటుంది అని ఎస్సై ట్రస్ట్ సభ్యులకు సూచించారు. పోలీసుల తోడ్పాటు ఉంటేనే రక్తదాన శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మూడు రోజులుగా రక్తదాన శిబిరం కోసం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. తాడ్వాయి పోలీసుల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సాహవంతులైన యువకులు, విద్యావంతులు ఆరోగ్యంగా ఉన్నటువంటి గ్రామపెద్దలు, మహిళలు విద్యార్థులు ఈ రక్తదాన శిబిరంలో పాలుపంచుకోవచ్చునని కోరారు. దామెరవాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈ శిబిరం నిర్వహించారు. గ్రామస్తులు అప్పాజి తిరుపతి, నూశెట్టి రమేష్, మరికొందరుపెద్దలు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. అదేవిధంగా బీరెల్లికు చెందిన సీనియర్ యువ నాయకుడు పోగు నగేష్, బీరెల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా దామెరవాయి గ్రామానికి చెందిన ఇట్టికారి కృష్ణ, బాగె కోటేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులంతా రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ .. రక్తదాన శిబిరం ఇంత పెద్ద ఎత్తున నడుస్తుందని తాము అనుకోలేదని అన్నారు. యువకులు ముందుండి భారీఎత్తున నడిపించడం, జ్వాలా ట్రస్ట్ సభ్యులకు మూడు గ్రామాల యువకులు, తాడ్వాయి గ్రామస్తులు ప్రోత్సహించి చేదోడు, వాదోడుగా నిలవడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేసిన యువకులకు ప్రశంసాపత్రాలను జ్వాలా ట్రస్ట్ సభ్యులు అందజేశారు. దామెరవాయి గ్రామపెద్ద అప్పాజీ తిరుపతి మాట్లాడుతూ .. ఇక ముందు రక్తదాన



శిబిరాలను మరిన్ని నిర్వహించి ఎన్నోసేవలందించాలని జ్వాలా ట్రస్ట్ సంఘ సభ్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీసులు, దామెరవాయి, బీరెల్లి, తాడ్వాయి, గ్రామాలకు చెందిన యువకులు, గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.



# కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు సీనియర్ సిటిజెన్ల బదిలీ వీడ్కోలు సన్మానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బదిలీపై వెళ్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషకు,ములుగు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి బదిలీపై వెళ్లిన జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) టిఎస్ దివాకర్‌లకు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరిచిన కలెక్టర్ బి.సత్యప్రసాద్‌లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ల,పెన్షనర్స్ అసోసియేషన్ల జిల్లా శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.శనివారం రాత్రి సుమంగళి గార్డెన్స్‌లో జరిగిన ఆత్మీయ సన్మాన మహోత్సవంలో ఆయా అసోసియేషన్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఒక సంవత్సరం 4 మాసాలు మాత్రమే జిల్లా కలెక్టర్ పనిచేసిన షేక్ యాస్మిన్ భాష ఆదర్శ ప్రజా కలెక్టర్‌గా ప్రజలు మన్ననలు పొందారన్నారు.అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక ఓటింగ్ శాతం పెంచారని,వయోవృద్దుల చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసి కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిపారని కొనియాడారు.బవిష్యత్తులో షేక్ యాస్మిన్‌భాష రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించబడాలని దేవుణ్ణి కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ఉపాధ్యాక్షుడు పిసి హన్మంతరెడ్డి,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,పెన్షనర్ల జిల్లా ప్రదాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాద్యాక్షుడు ఎండి యాకూబ్,మహిళా కార్యదర్శి కరుణ,సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్ల జిల్లా ప్రతినిదులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సత్యంను పరామర్శించిన బండి సంజయ్



**చొప్పదండి ప్రభాతవార్త** కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంను ఆదివారం హైద్రాబాద్‌లోని అల్వాల్‌లో ఆయన నివాసంలో పరామర్శించారు. మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి ఆత్మహత్యకు పాల్పడగా ఆయన మేడిపల్లి సత్యంను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. మనోధైర్యంతో ఉండాలని సూచించారు. రూపాదేవి మృతి మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు.

# బదిలీపై వెళ్లిన కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను సన్మానించిన జగిత్యాల టిఎన్జీవోలు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన షేక్ యాస్మిన్ భాషను,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్‌ను జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఉద్యోగులు వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.స్థానిక సుమంగళి గార్డెన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ మాట్లాడుతూ ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా మొదలుతూ వారికి ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేవారని తెలుపుతూ వారికి టిఎన్జీవోల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుదుమజ్జి సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ మాట్లాడుతూ జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచడంలో టిఎన్జీవోల సేవలు మరువలేనివని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీందర్, రాజేందర్, సుగుణాకర్, మధుకర్, మహమూద్, సురేందర్‌నాయక్, మమత, పవిత్ర, ఖాజీం, మురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు ప్రభుత్వాల కుట్ర



**- పార్టీలకు అతీతంగా సింగరేణిని కాపాడుకోవాలి**

**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విషయంలో రెండు ప్రభుత్వాల వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గ బ్లాకుల ప్రైవేటీకరణ టెండర్లకు మద్ధతు ఇవ్వడానికి ఢిల్లీకి వెళ్లడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. బొగ్గ బ్లాక్‌లకు వ్యతిరేకమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారం రాక ముందు ఒకలా అధికారం వచ్చిన తరువాత మరోలా మాట్లాడుతూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. సింగరేణి బ్లాకులు ప్రైవేట్ పరం కాకుండా సింగరేణి కార్మికులు ఏకమై ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రామగుండం పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బొగ్గ బ్లాక్‌లను ప్రైవేట్ పరం చేయమని మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవ చేశారు. ఇప్పుడు బొగ్గ బ్లాక్‌లను వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించడంలో ఆంతర్యం ఏమిటనీ చందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బొగ్గ బ్లాక్‌లు వేలం కాకుండా పోరాడాలని సూచించారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఈ ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా సింగరేణి ప్రైవేట్‌పరం కాకుండా పోరాటం చేయాలని చందర్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, కుమ్మరి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, జావెద్ పాషా పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామిని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- రూ.2లక్షల రుణమాఫీతో రైతుల్లో సంతోషం - కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**




**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి రూ. 2లక్షల రుణమాఫీని అధికారంలోకి వచ్చిన 6నెలల్లో నేరవేర్చిందని మేనిఫెస్టో కమిటి చైర్మన్ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు చొరవతో రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం రూ. 2లక్షల రుణమాఫీ చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం పట్ల రాష్ట్రంలోని రైతు కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో ఆయన పాల్గొని పటాకలుపేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందలతో బాధపడుతున్న రైతులకు రూ2లక్షల రుణమాఫీ వారికుంటుంబాల్లో ఎంతో సంతోషం నింపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా రైతులను కాపాడుకుంటుందన్నారు. ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చేసిన వెంటనే సిద్దిపేట ఎమ్మెల్యే హారీష్‌రావు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సదానందం, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, బిసిసెల్ అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బురదమయమైన రోడ్డుతో ఇబ్బందులు

**- పట్టించుకోని ఆసుపత్రి అధికారులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలో వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆసుపత్రికి రోడ్డు కరువైంది. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆసుపత్రికి వెళ్లే మార్గం పూర్తిగా బురదమయంగా మారడంతో... నడవటానికి కూడా వీలు లేకుండా తయారైంది. డయాలసిస్ పేషంట్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. అసలే నడవలేని వారికి... లోపలికి ఆటోలు రావాలంటే ఆ బురద రోడ్డులో రాలేమంటున్నారు. నడుస్తూ వెళ్లినా వారు బురదలో జారిపడి గాయాలు అయిన సంఘటనలు ఉన్నాయి. అసలే డయాలసిస్ చేయించుకునే పేషంట్లు, బురద రోడ్డుతో రాలేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



# ఘనంగా ఒలింఫిక్స్ దినోత్సవం

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ఒలింఫిక్స్ డే సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో ఒలింఫిక్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆదివారం వివేకానంద విగ్రహం నుండి ప్రారంభమైన ర్యాలీని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా శాస్త్రీ విగ్రహం వరకు ప్రధాన రహదారుల మీదుగా టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి సుంచు అశోక్ మాట్లాడుతూ ఒలింఫిక్స్ డే సందర్భంగా ప్రపంచ దేశాలు కూడా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని, మన భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఎంతైనా అవసరం అని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల విద్యార్థులను క్రీడలపై దృష్టి సారించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల తల్లిదండ్రులు అందరూ కూడా ఆలోచించి క్రీడారంగం పట్ల దృష్టి సారిస్తే విద్యార్థులు చిన్నతనము నుండి క్రీడలలో శారీరక దృఢత్వం పెరుగుతుందని, మానసిక ఉల్లాసంగా విద్యార్థులు చక్కటి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు రాందాస్, కార్తీక్, ఫిజికల్ డైరెక్టర్ రవీందర్, మాజీ ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మీడియా వాస్తవాలు రాయాలి

-కేయూ దూరవిద్యాకేంద్రం

డైరెక్టర్ ప్రొ.రామచంద్రం



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త : ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కేయూ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ.వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూరవిద్య కేంద్రంలోని జర్నలిజం (రెగ్యులర్) విభాగంలో 2022-24 విద్యాసంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కేయూ జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ప్రొ.వల్లూరి రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు సమాజంలో చోటుచేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్లుగా రాయాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్‌తోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్‌తో పాటు దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించుకునేలా సంబంధిత దూరవిద్యా కేంద్రం అధికారులకు ఆదేవాలు జారీ చేస్తామన్నారు. ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకొని జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డు చేయడంతోపాటు ఎడిటింగ్ చేయడంతోపాటు మీడియాలో వచ్చే వార్తలను కూడా రికార్డ్‌చేసి ఎడిటింగ్ చేసినటువంటి ప్రిక్రియలో మెలకువలను నేర్చుకోవాలన్నారు. ఈ దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణామాలను ఆకలింపు చేసుకొని వాస్తవాలను ప్రతిపాదికన వార్తలు రాయాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పనిచేయాలని ఆచార్య రామచంద్రం అన్నారు. కేయూ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని, కొన్ని మీడియా సంస్థలు పెట్టుబడికి కట్టుకథల వార్తలు రాస్తున్నాయని నిశితంగా విమర్శించారు. జరల్నిజం కోర్సు ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని సమాజంపట్ల జర్నలిస్టుల నిశిత దృష్టి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యునికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని, ప్రతీ సంవత్సరం 15మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ లభిస్తుందని, కేయూ జర్నలిజం విద్యార్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశ్రాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ తెలిపారు. రెగ్యులర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మిషన్లు పెరిగాయన్నారు. దూరవిద్యాకేంద్రం ఆధీనంలో ఉన్న మీడియా యూనిట్, స్పోకెన్ ఇంగ్లీష్, ల్యాబ్, గ్రంథాలయంలను జర్నలిజం రెగ్యులర్ విద్యార్థులు వినియోగించేలా అనుమతి ఇచ్చినందుకు డాక్టర్ సంగని మల్లేశ్వర్ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ.రామచంద్రంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహరాములు, డాక్టర్ డి.శ్రీకార్‌యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూరవిద్య కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్, మానస, శివకృష్ణ, అన్నపూర్ణతోపాటు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## డీసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన బంజారా ఐక్యవేదిక నాయకులు

జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :



జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను జనగామ జిల్లా బంజార ఐక్యవేదిక నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు స్వాగత సుమాంజలులు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక బంజార ప్రజల ఇబ్బందుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అమాయక గిరిజనులపట్ల సూచనలు, సలహాలు అందించాలని, జాతి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వాంకుడోతు అనిత, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు అజ్మీరా స్వామినాయక్, భిక్షపతి నాయక్, మిట్యానాయక్, కాలురాం నాయక్, రవినాయక్, శంకర్‌నాయక్, మూర్తి, జితేందర్, కీమ్లా నాయక్, లక్ష్మణ్‌నాయక్, ఉద్యోగ నాయకులు కిషన్, హరిలాల్,వీర్యానాయక్, బిక్కునాయక్,లాల్మ నాయక్, రవి, భికోజీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీలకు ప్రమోషన్లు కల్పించాలి

-టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీలకు ప్రమోషన్లు కల్పించి ఎస్జీలకు న్యాయంచేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ముఖనయమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ (పీఎస్‌హెచ్‌ఎం) పోస్టులు మంజూరు చేయకుండా మాట తప్పారని, ప్రస్తుత ప్రభుత్వమైనా అట్టి పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్జీటీలకు పధోన్నతి ఇచ్చి భర్తీ చేయాలన్నారు. విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రాథమిక స్థాయిలో విద్యసరిగ్గా అందితేనే ఆ విద్యార్థి భవిష్యత్‌లో రాణిస్తాడని, దాని కొరకు ప్రతీ ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు, ప్రతీ తరగతికి ఉపాధ్యాయుడు చొప్పున స్టాఫ్ ప్యాటర్న్ ఉండాలని అన్నారు. అందువల్ల గత ప్రభుత్వం హామీ ఇచ్చినవిధంగా పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి పీఎస్‌హెచ్‌ఎం అర్హతల విషయంలో ఎన్‌సీటీఈ విధించిన నిబంధనలను సవరించి డీఈడీ, బీఈడీ అర్హతలు కలిగిన ఎస్జీటీలకు కామన్ సీనియారిటీ పద్ధతిలో ప్రమోషన్లు కల్పించి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో ప్రమోషన్ పొంది విధులలో చేరిన వారి ఖాళీలను గుర్తించి మిగిలిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా భర్తీ చేసి పాఠశాలల్లో ఖాళీలు లేకుండా చూడాలని, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని గాడిన పెట్టాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించిన సింగపురం ఇందిర

రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఆర్‌వీఎస్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా జిల్లాలోనే మొదటిసారిగా అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను ఆదివారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పార్లర్‌లో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన మిషన్‌లను ఆమె పరిశీలించారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ నేటి తరం మహిళలు తమ సౌందర్యంపట్ల ఎంతో ఉపయోగకరంగా భావించే ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు,గాదె మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బానోతురంగమ్మ, బిక్కునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవి, నాయకులు మినుముల వెంకట్‌రెడ్డి, మహ్మద్ రషీద్, శ్రవణ్, కొయ్యడ మల్లేశ్, రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :



పాలకుర్తి మండల బీజేపీ కార్యాలయంలో జన సంఘ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల అధనయక్షులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్, శాతాపురం మాజీసర్పంచ్ దేవరాజ్, వల్మిడి మాజీ దేవస్థానం డైరెక్టర్ పిట్టల సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :



బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ 71ఏళ్ల క్రితం ఈరోజు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ నిర్బంధంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్నుమూశారని, ప్రతిపక్ష నాయకుడిగా జమ్మూకాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్‌చేస్తూ 1950లో ఆయన ఇచ్చిన ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నినాదం దేశాన్ని తట్టిలేపిందని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, బీజేవైఎం నాయకుడు పెద్దబోయిన రాజు, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలక వర్గానికి ఘన సన్మానం

తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని మరియపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామానికి చేసిన సేవలను గుర్తించి ఆగపే బాప్టిస్ట్ చర్చి ఫాస్టరన ఏనుగుల చిరంజీవి, సంఘం కార్యశోధకుల ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ బీరెడ్డి జార్జిరెడ్డిని ఉపసర్పంచ్ చాట్ల జోసెఫ్, పాలక వర్గ సభ్యులను, గ్రామకార్యదర్శి ఆమనగంటి మహేందర్‌ను ఆదివారం శాలువా లతో సన్మానించారు. కార్యక్రమంలో ఆగపే ఇంటర్ ఫేత్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె.ఎం.జాన్, సభయలు పాల్గొన్నారు. ఈసందర్భంగా సామాజిక సేవలో నిత్య కృషివలుడైన కెఎం.జాన్ చేసిన సేవలకు గుర్తుగా మరియ పురం గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామ పాలక వర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది అందరు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## చిరు వ్యాపారాలపై చినుకు దెబ్బ

### -సోడా,కొబ్బరిబోండా, చెరుకు బండ్లపై ఎఫెక్ట్

పరకాల-ప్రభాతవార్త:




వేసవి సీజన్‌లో చిరు వ్యాపారాలను నమ్ముకుని జీవించే ఫుట్ పాత్ వ్యాపారులపై చినుకు దెబ్బ పడింది.ప్రతి ఏడు ఎండాకాలం వచ్చిందంటే చాలు..సోడా, కొబ్బరిబోండం, చెరుకు రసం, జ్యూస్ సెంటర్లకి మంచి గిరాకీ ఉండేది.అయితే మారిన వాతావరణ పరిస్థితులతో ఫుట్ పాత్‌ను నమ్ముకొని జీవించే వలస జీవులపై మసక మేఘాలు కమ్ముకున్నాయి.వాతావరణం చల్లబడడంతో రోడ్ల వెంట ఏర్పాటు చేసిన శీతల పానీయాల బండ్లు వెలవెలబోతున్నాయి.పరకాల పట్టణంలో సీజన్‌ను నమ్ముకుని ప్రారంభించిన చిరు వ్యాపారులు గిరాకీ లేక విలవిలాడుతున్నారు.ఈసారి భారీ సంఖ్యలో తోపుడు బండ్లు వెలిశాయి.వర్షాలు కురుస్తుండడంతో వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడింది.ముఖ్యంగా గత వారం రోజుల నుంచి వాతావరణం చల్లమడడంతో పాటు వర్షాలు పడుతుండడం వలన వారి వ్యాపారాల పాలిట శాపంగగా మారింది.వ్యాపారాన్ని నమ్ముకుని వ్యాపార అభివృద్ధి కోసం చిన్నచిన్న మైక్రో ఫైనాన్స్‌ల ద్వారా రుణం తీసుకొని వ్యాపారం చేస్తున్న వీరి జీవితాల్లో చినుకు దెబ్బ ఆర్థికంగా నష్టపోయేలా చేసింది.ఆర్థికంగా చిరు వ్యాపారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -అర్హులైన రైతులకు రుణమాఫీ

### -ఒకేసారి రైతుల ఖాతాలో జమ

### -పట్టణ ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్ గౌడ్

పరకాల,జూన్ 23, ప్రభాతవార్త



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.రుణమాఫీ పైన ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ప్రకటించిన ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ విలీన గ్రామం రాజీపేట గ్రామంలో రైతులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట ఇస్తే తప్పదని మరోసారి కాంగ్రెస్ నిరూపించిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఊరించి..ఊరించి లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి రైతులను ఇబ్బందులపాలు చేసిందన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన వాగ్ధానం ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా డిసెంబర్ 9న 31వేల కోట్లతో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.కొందరు గిట్టను వ్యక్తులు అబద్దాలను ప్రచారం చేస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని 2018 నుండి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని ఎలాంటి సందేహాలే అనుమానాలకు గురికా వద్దన్నారు.రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకమంతా అండదండగా నిలిచి ఏ ఎన్నికలు వచ్చినా గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పల్లెబోయిన నరేష్, గువ్వ క్రాంతి, తుమ్మల రవి, చింతల కుమార్, గువ్వ తిరుపతి, ఉప్పు పాణి, సంజీవ, గువ్వ చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పశువుల సంతలో నిలువు దోపిడీ

### -అందినకాడికి దోచుకుంటున్న కాంట్రాక్టర్లు

### -నిబంధనకు విరుద్ధంగా వసూళ్లు

### -అన్నదాత దోపిడీకి గురవుతున్నా పట్టని అధికారులు

పరకాల-ప్రభాతవార్త:



ధనార్జనే ధ్యేయంగా పశువుల క్రయ, విక్రయాల కోసం సంతకు వచ్చే రైతుల నుండి నిబంధనలకు విరుద్ధంగా తై బజార్ గుత్తేదారులు అధిక వసూళ్ళు చేస్తూ భారీగా డబ్బులను దండుకుంటున్న ఘటన పరకాల పట్టణంలోని పశువుల సంతలో చోటు చేసుకుంటుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం పట్టణంలోని పశువుల సంతలో గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎన్నో వ్యయ ప్రయాసాలకు కోర్చి వచ్చిన రైతుల నుండి అధికంగా డబ్బులు దండుకుంటున్న పట్టించుకునే యంత్రాంగమే లేదని పలువురు మండిపడుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా అదిక వసూలు చేస్తున్న ఎవరి ముడుపులు వారికి అందుతున్నందున పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చర్యలు శూన్యం..**

పశువుల సంత వేలంలో గుత్తదారులు సిండికేట్‌గా మారి ఒకరే దక్కించుకుంటున్నారు.నిబందనలకు విరుద్ధంగా సంతలో క్రయవిక్రయాలకు వచ్చిన వారి నుండి మొదలు చిన్న చిన్న వ్యాపారలు చేసుకునే వారి దగ్గర నుండి నిబంధలనకు విరుద్ధంగా అధిక డబ్బులు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోకపోవడంతో గుత్తేదారులు మరింత రెచ్చిపోతున్నారు.రసీదుపై ధర ముద్రించి ఉండాల్సింది ఉండగా అందుకు విరుద్ధంగగా ఒక వేకకు 120 రూపాయలకు బదులుగా 200 నుండి 250వరకు వసూలు చేస్తున్నారు.చిన్న చిన్న వ్యాపారస్తులు,చాపలై చిరువస్తువులు అమ్ముకునే వారి నుండి సైతం భారీగా



దండుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడంతో అధికారులకు భారీగా ముడుపులు అందుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.పశువుల సంత వేలం ద్వారా పురపాలక సంఘానికి ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్నా వార సంతలో రైతులకు,పశువులకు కనీసం త్రాగునీరు వసతి కల్పించడం లేదని రైతులు ఆవేదనచెందుతున్నారు.విశాలమైన స్థలము ఉన్నా కూడా మూత్రశాలలు,మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం పట్ల రైతులు,క్రయవిక్రయానికి వచ్చిన అమ్మకం దారులు, కోనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు మూగజీవాలు ఎలాంటి గ్రాసం లేకుండా పడి ఉంటున్నాయని రైతులకు త్రాగునీటి వసతి ,సేద తీరేందుకు నిలువ నీడ కల్పించలేదని రైతులు ప్రజలు మండిపడుతున్నారు.

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు...**

సంతలో ఎంత వసూలు చేస్తున్నారు.నిబంధనలకు లోబడి వసూలు చేస్తున్నారా లేదా పర్యవేక్షించాల్సిన అధికారులు తమ బాధ్యత మరచి తమ కేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.ఈ తతంగం చూస్తుంటే మున్సిపల్ అధికారుల, గుత్తేదార్లు కుమ్మక్కయ్యారా అన్న అనుమానాలు బలంగా వినిపిస్తాయి.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఇదేవిషయమై మున్సిపల్ కమిషనర్ నర్సింహని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## హన్మకొండ వార్త

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సభలో రస బస

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మాణిక్యపూర్ గాంధీనగర్ గ్రామాల సంయుక్త అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొన్నంకు హనుమకొండ జెడ్పి చైర్మన్ సుధీర్ మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సభలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. బీసీలలో సీఎంగా అవకాశం వస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ మొదటి వరుసలో ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో దళితులకు రూ.12 లక్షల మంజూరు చేయడం కోసం కేబినెట్‌లో మాట్లాడాలని చైర్మన్ మంత్రిని కోరగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఇది రాజకీయ వేదిక కాదని చర్చించుకోవడానికి సమయం కాదని అగ్రహించారు. ఈ ఆవిష్కరణ సభలో హాజరైన కొందరు దళితులు జెడ్పీ చైర్మన్‌తో వాగ్దేవాదానికి దిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదని జడ్పీ చైర్మన్‌పై అగ్రహిస్తూ విగ్రహావిష్కరణ సభ నుండి వెళ్లిపోవాలని సభ రసాభాసగా మారింది.

## మైనర్ల వేగం...పెద్దలకు శోకం..!

### -మోటారు సైకిల్‌పై దూసుకెళుతున్న చిన్నారులు,యువకులు

పరకాల-ప్రభాతవార్త:

తల్లిదండ్రులకైనా పిల్లలే సర్వస్వం.వారిపై అతి ప్రేమో.అవగాహన రాయిత్యమో గానీ మైనర్లకు ద్విచక్ర వాహానాలు ఇచ్చి సంబరపడిపోతున్నారు.కంటికి రెప్పాలా కాపాడుకోవాల్సిన చిన్నారులను ప్రమాదంలో పడేయడంతో పాటు ఎదుటివారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు.నేటి సాంకేతిక యుగంలో పిల్లలు వాహనాలపై ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నారు.కొందరు తల్లిదండ్రులు వద్దని చెబుతున్నా వినకుండా వాహనాలు నడిపిస్తున్నారు.దీంతో తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోడంతో పాటు తల్లిదండ్రులకు శోకం మిగిలిస్తున్నారు.మరికొందరు తల్లిదండ్రులు స్వయంగా డ్రైవింగ్ నేర్పిస్తున్నారు.ఇటీవల పల్లెల్లో, పట్టణాల్లో బాలురు వాహనాలు నడపడం ఎక్కువగా కనిపిస్తుంది.సైకిళ్ళు నడపాల్సిన వయసులో ద్విచక్ర వాహనాలపైపాఠశాలలు,కళాశాలలకు వెళుతున్న విద్యార్థులు చాలామంది ఉన్నారు.తల్లిదండ్రులే పిల్లలకు వాహనాలు ఇచ్చి దుకాణాలు, మార్కెట్‌లో సరుకులు కొనుగోలు చేయాలని పంపిస్తున్నారు.కొందరు తల్లిదండ్రులైతే తమ కుమారుడు ద్విచక్ర వాహనం నడుపుతున్నాడని గర్వంగా చెప్పుకుంటున్నారు.పిల్లలకు వాహనాలు ఇవ్వడం నేరమని తెలిసి తప్పు చేస్తున్నారు.పిల్లలు ద్విచక్ర వాహనంపై వాయు వేగంతో వెళుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదు.పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తే కొంతవరకు ప్రమాదాలు నివారించవచ్చని ప్రజలు కోరుకుంటున్నారు.పిల్లలకు వాహనాలు ఇస్తే ప్రమాదాల బారిన పడి ఇబ్బందులు పడక తప్పదు అని తల్లిదండ్రులు గ్రహించాలి.మైనర్లు ప్రమాదానికి గురి చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తారు.జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుంది. రూ.25వేలు వరకు జరిమానా విధించే అవకాశం కూడా ఉంటుంది.ఇది గ్రహించి తల్లిదండ్రులు ఆలోచించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.



# సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం

### అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు

### ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో మంత్రికి పాలాభిషేకం



**ఖమ్మం రూరల్, జూన్ 23, ప్రభాతవార్త:** రాబోయే సంవత్సరంలోపే పాలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా కైకొండాయిగూడెం,టీఎన్జీవోస్ కాలనీ, సాయిగణేష్‌నగర్, సాయిప్రభాత్‌నగర్, నాయుడుపేట, ఆరెంపుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గడిచిన ఆసెంబ్లీ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన తనను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో న్యాయం జరగలేదని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవారి ప్రభుత్వం తెచ్చుకున్నారని తెలిపారు. ఆసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికి న్యాయం చేస్తామని చెప్పానని తప్పకుండా రాబోయే సంవత్సరం లోపే నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలంటిని పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో పేదలకు ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ హయంలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, పెన్షన్‌లు ఇస్తామన్నారు. లింక్‌రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేయాలనే సంకల్పంతో రాబోయే రెండు నెలల్లోనే 31వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయబో తున్నామని మరోమారు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల కాకిగోలను తలదన్నే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. గత ప్రభుత్వంలో 7లక్షల కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోయి కొట్టుకుపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టాల్సి వస్తుందని తెలిపారు. అదే విధంగా నాయుడుపేట గ్రామంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో బండి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## మోడీ ... కార్పొరేట్ల కాపలాదారు

### -దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలు

### -కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు

### -ఎర్రజెండాలే అండగా, దండా

### -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**సారపాక, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ కార్పొరేట్ల కాపలాదారుడిగా మారారని, మత విద్వేషాలకు కేంద్ర బిందువైన బీజేపీ చేతిలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక తాళ్ళగొమ్మూరులో ఏఐటీయూసీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా 2వ మహాసభ కడారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సభా ప్రాంగణంలో ఏఐటీయూసీ జెండాను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఎగురవేశారు. అనంతరం అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ .. ప్రధాని మోడీకు కార్మికులంటే చులకన భావమని, అందుకే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే ఏఐటీయూసీ కార్మిక సంఘం ఉందని, ఆనాటి నుంచి నేటి వరకు కార్మికుల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. హక్కుల సాధన కోసం కార్మిక లోకం నిప్పుకనేకలై పోరాటాలు చేయాల్సిన తరుణం మరోసారి ఆసన్నమైందని అన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టి బీజేపీ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను వేలం వేసేందుకు కుట్రలు ఏస్తుందని, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో హైద్రాబాద్ కేంద్రంగా ఇందుకు కుట్రలు జరుగుతున్నాయని, దీనిని తిప్పికొట్టాలని అన్నారు. చట్టసభల్లో వందల కోట్లకు అధిపతులు, నేరగాళ్ళు ఉన్నారని, ధనవంతులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని అన్నారు. సంఘాలు పెట్టుకునే అవకాశం, నిరసనలు తెలిపే హక్కు మాయమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సంఘాలే లేకుండా చేసే ప్రయత్నాలు చేశారన్నారు. ఎర్రజెండాలు నిరంతరం కార్మికులకు అండగా ఉంటాయని, కానీ ఆ జెండాలన్ని ఒక్క తాటిపైకి వచ్చి ఏక జెండాగా మారాలని, అప్పుడే మనం అనుకున్న రాజ్యస్థాపన జరుగుతుందని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య మాట్లాడారు. బొగ్గు పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, పాలకుల వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యాల విశ్వనాథం, బీకేఎంయు జిల్లా అధ్యక్షుడు రేసు ఎల్లయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా, లక్ష్మీకుమారి, శ్రామిక మహిళాఫోరం రాష్ట్ర నాయకురాలు సీ.హెచ్.సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



### విద్యార్థులకు ఇబ్బందులు కల్పిస్తే చర్యలు తప్పవు

### వార్డెన్‌కు అదనపు కలెక్టర్ వార్నింగ్

**ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మదుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం ఎన్ఎస్పీ క్యాంపు రోడ్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర బిసి ఆనందనిలయం వసతి గృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్‌హాల్, కిచెన్‌లను పరిశీలించారు. స్టోర్స్‌లో వంట సామాగ్రిని పరిశీలించారు. కూరల్లో వాడే కారంను పరిశీలించి శాంపిల్ తీసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న బోజన వివరాలను,మెనును అడిగి తెలుసుకు న్నారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. సరిపోను వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహ విద్యార్థులతో బోజనం, చదువు, ఏవైనా సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మంచాలు వెనుక భాగంలో బయట ఉండడాన్ని గమనించి వార్డెన్‌ను మందలించారు. మరమ్మత్తులు ఉన్న మంచాల మరమ్మత్తులు చేపట్టాలని, పనికిరాని వాటిని స్క్రాప్‌గా తీసివేయాలన్నారు. బయటి వ్యక్తులను హాస్టల్లోనికి అనుమతించరాదని తెలిపారు. నిర్వహణ లోపాలను సహించేది లేదని అదనపు కలెక్టర్ అన్నారు.

## పర్ణశాలలో నీటమునిగిన నారచీరల ప్రదేశం

### -భారీ వర్షానికి సీతవాగులో చేరిన వర్షపు నీరు

### -నారచీరల ప్రదేశాన్ని తిలకించకుండానే వెను తిరిగిన భక్తులు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీట మునిగింది. శనివారం రాత్రి సమీప ఛత్తీస్‌ఘడ్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో వర్షపు నీరు సీతవాగులో ప్రవేశించి సీతవాగు ఉధృతి పెరిగింది. దీంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం, పక్కనే సీతమ్మవారి విగ్రహం, శ్రీరాముని రాతి సింహాసనం నీట మునిగాయి. పర్ణశాలకు వచ్చిన భక్తులు సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని తిలకించడానికి ఆ ప్రదేశానికి వెళ్ళినప్పుడు ఆ ప్రదేశం అంతా నీటిలో మునగడంతో వెను తిరిగారు. గత రాత్రి ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలో భారీ వర్షం పడింది. సీతమ్మవారి నారచీరల ప్రదేశం వద్ద ఉన్న సూర్పనక్క చెట్టు ప్రాంతం, పలు దుకాణాల సముదాయాల్లో వాగులో నీరు చేరింది.

# విద్యారంగ సమస్యల పరిష్కారంకై ఉద్యమాలు నిర్వహిస్తాం

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త



విద్యారంగ సమస్యల పరిష్కారంకై ఉద్యమాలు నిర్వహిస్తామని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ అన్నారు. ఆదివారం నర్సంపేటలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వం యొక్క ఆదేశాలను పట్టించుకోకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లో బుక్స్ ను ఇష్టానుసారం ధరలకు అమ్ముతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. యజమాన్యాలకు ప్రభుత్వం చెప్పినప్పటికీ కూడా విచ్చలవిడిగా అమ్మడం బాధాకరమన్నారు. విద్యాధికారి నిర్లక్ష్యం వల్లనే యజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్న విద్యా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ యొక్క విద్యాసంస్థ యజమాన్యం కూడా ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యం వల్లనే యజమాన్యాలు ఏలాంటి నిబంధన పాటించకుండా పాఠశాల నడుపుతున్నారని ప్రశ్నించిన వారిపై దాడులకు సైతం తెగబడడం బాధాకరమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ విద్యాసంస్థలపై నిబంధనలు కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంలాగా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మట వర్షన్, జిల్లా నాయకులు అనిత, రాజు, రమేష్, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా టీం మహిళా అధ్యక్షురాలు

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మహిళా టీం మహిళా అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత మర్యాదపూర్వకంగా టీం మహిళా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ అధ్యక్షతన కాబోయే మంత్రివర్యులు దొంతి మాధవరెడ్డి స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చాలు శాలువాలతో సత్కరించారు.

## మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డ్యాగల శ్రీనివాస్

నర్సంపేట, జూన్ 23,ప్రభాతవార్త



నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు వేముల రాజేష్ కూతురు సంవత్సరిక కార్యక్రమానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ హాజరై రాజేష్ కూతురు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు గోక నవీన్ కుమార్‌తో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వితంతువుల హక్కుల సాధన కోసం పోరాడుదాం

దుగ్గొండి, జూన్ 23, ప్రభాతవార్త



వితంతువుల హక్కుల సాధన కోసం చేయిచేయి కలిపి నిరంతరం పోరాడుదాం అని బాల వికాస ప్రతినిధి శ్రీదేవి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఆదివారం బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువులు దినోత్సవం సందర్భంగా ర్యాలీ మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో వితంతువులను చేరదీసి మనోధైర్యం కల్పించాలన్నారు. చేయిచేయి కలుపుదాం వితంతువు మూఢచారంను ఆరికడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో బాల వికాస సభ్యులు రజిత, లక్ష్మి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

ఖానాపురం, జూన్ 23, ప్రభాతవార్త

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం కాంగ్రెస్ నాయకులు చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం కాంగ్రెస్ నాయకులు చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, ముస్తాఫా, రాజు, లాల్‌సాబ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశివరామక్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్‌గా నడిపెల్లి రాజేశ్వర్ రావు

ఖానాపూర్, జూన్ 23, ప్రభాతవార్త



ధర్మరావుపేట శ్రీ శివరామ క్షేత్రం ఆలయంలో దుగ్యాల పాపారావు అధ్యక్షతన ఆలయంలో సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి కొరకై తగు సూచనలు సలహాలు ఇస్తూ ఆదివారం ఆలయ నూతన కమిటీ కార్యవర్గాన్ని 44మందితో వేయడం జరిగింది. నూతన కమిటీ వివరములు గౌరవ అధ్యక్షులుగా దుగ్యాల పాపారావు, తాళ్లపెల్లి శ్రీనివాస్ రావు, ఆలయ కమిటీ చైర్మన్‌గా నడిపెల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్‌గా వెన్ను సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పోతరాజు కరుణాకర్, సహాయ కార్యదర్శిగా కూస కుమారస్వామి మరియు దారం సోత్ బాలునాయక్, కోశాధికారిగా ఎర్రబెల్లి వసంతారావు, ముఖ్య సలహాదారులుగా అడ్డూరి మోహన్ రావు, అనుముల వెంకట రెడ్డి, పాలేపాటి సంపత్ రావు, భూక్య మాన్సింగ్ నాయక్, కోదాటి వెంకటేశ్వరరావు, బల్గూరి విజాకర్ రావు, పాలకవర్గ సభ్యులుగా కర్రే రమేష్, కోదాటి సంపత్ రావు, చిర్ర లింగయ్య, ఆరెల్లి రామచందర్ రావు, జంగిలి వెంకన్న, కోరే రమేష్, పోల్సాని రవీంద్రరావు, పంతంగి రజినీకాంత్, కోదాటి విద్యాసాగర్ రావు, చిడిమండ్ల మోహన్ రెడ్డి, పీసరి ముత్తయ్య, పలేపాటి సంపత్ రావు పెద్ద, కోలుగూరి దేవేందర్, నాగినేని వెంకటేశ్వర్లు, తక్కలపల్లి కరుణాకర్ రావు, కోనుకటి సుధన్, కొలుగూరి రవీంద్రరావు, వడ్లకొండ కుమారస్వామి, అటికే దేవేందర్, రాజబోయిన ప్రభాకర్, భాషబోయిన ఐలయ్య, కత్తాల సత్యనారాయణ రావు, వేల్పుల సుధాకర్, కత్తాల రాజేశ్వర్ రావు, లింగబత్తుల యాగస్వామి, పోల్సాని సంపత్ రావు, కాసోజు సోమయ్య, సుర్నేని భుజంగారావు, కత్తాల మాధవరావు, భాషబోయిన అశోక్, కొడిమాల యాకస్వామి, ఎర్రబెల్లి సంపత్ రావు, రాజబోయిన సుధాకర్‌లను నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

## కిరాణం షాపులలో తనిఖీలు నిర్వహించిన ఎస్సై

నెక్కొండ, జూన్ 23, ప్రభాతవార్త

నెక్కొండ సీఐ ఆదేశాల మేరకు నిషేధిత గుట్కా మరియు అంబార్ ప్యాకెట్లు వాటిపైన నెక్కొండ మండలంలోని అన్ని కిరాణం షాపులు మరియు పాన్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా నెక్కొండలోని కర్నాటి వెంకటేశ్వర్లు, సన్ ఆఫ్ పట్టాభి రమణ, వయసు 62 అని అతని ఇంటిదగ్గర నిలువచేసిన సుమారు 61212 విలువ గల నిషేధిత తంబాకు మరియు గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడం జరిగిందని ఎస్సై మహేందర్ తెలిపారు. నిషేధిత గుట్కా మరియు తంబాకు అమ్ముతున్న అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేందర్ తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పరుసు, ఖాజా పాషా, రమేష్, మంజుల, చిమ్లా నాయక్, క్రాంతి పాల్గొన్నారు.



## డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధిద్దాం

-రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ గారి ఆశయాలను సాధిద్దాం అని వరంగల్ జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు అధ్యక్షతన ప్రముఖ పార్లమెంటేరియన్, జాతీయవాది, మాజీ కేంద్ర మంత్రి జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా వర్థంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కంటెస్టెడ్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనయల పృధ్వీరాజ్ హాజరై డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహి చలేగా అంటూ జాతి జాగృతికై గళమెత్తిన మార్గదర్శి, నిరంతరం దేశం కోసమే తపించిన మహర్షి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. హిందువుల హక్కులకై గొంతెత్తి నినదించిన చైతన్య దీప్తి భారతీయ జన సంఘ్‌ని స్థాపించి హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధించే విధంగా పని చేస్తూ ముందుకు సాగుదామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట 2వ వార్డు కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, రూరల్ మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఐటీ మరియు సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడూరు సందీప్, పట్టణ ఉపాధ్యక్షులు శివాంజన్ సింగ్, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు అచ్చ దయాకర్, చెన్నరావుపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ కీసరి సాంబరాజు, సీనియర్ నాయకులు పొదిల్ల రామ్ చందర్, యెవ మోర్చా నాయకులు అన్వేష్, భవాని శంకరన, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త*



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఏక కాలంలో రైతుల రుణమాఫీ 2 లక్షలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన మేరకు భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లూరి మధు, దాట్ల శ్రీనివాస్, ఆకుల మహేందర్, క్యాతరాజు సాంబమూర్తి, కుర్మిళ్ల శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*మల్హర్‌రావు, జూన్ 23, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్యాంసుందర్ తెలిపారు. ఈ సమావేశానికి మండల ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. ఇదిలా ఉండగా గతంలో నిర్వహించ తలపెట్టిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఈసారైనా ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై ప్రజా సమస్యలపై చర్చించి, పరిష్కార దిశగా ప్రయత్నించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్**

*భూపాలపల్లి రూరల్, జూన్ 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని స్థానిక భగత్ సింగ్ భవన్ పార్టీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాష్ట్రస్థాయి రాజకీయ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ ఈ నెల 25,26,27వ తేదిన కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రాష్ట్ర కమిటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క శిక్షణ తరగతులకు యూనివర్సిటీ ప్రొఫెసర్లు రావడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలపైన భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించి మళ్లీ పరీక్ష నిర్వహించాలని కోరారు. విద్యార్థులు పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర శిక్షణ తరగతులకు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఓంకార్, అరవింద్, లావణ్య, స్వరూప, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**-1989-90లో పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ కలయిక**

*మల్హర్‌రావు, జూన్ 23, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత తాము చదివిన పాఠశాలలో ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. 35 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత కలిసిన బాల్య స్నేహితులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంతో భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్‌లు చేస్తూ ఆనందించారు. ఇంత చక్కటి కార్యక్రమానికి రూపకల్పన చేసి ముందుండి నడిపిన తమ సహచర మిత్రులకు తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

**-ఎంపిక కాబడిన అర్హులకు న్యాయం చేకూర్చాలి**

**-బిజెపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి**

**-ఎమ్మార్పీఎస్ కాటారం**

**మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

*కాటారం, జూన్ 23, ప్రభాతవార్త*



దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, ఎంపిక కాబడిన అర్హులకు న్యాయం చేకూర్చాలని బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో దళిత బంధు లబ్దిదారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దళిత బంధు లబ్దిదారులను గత ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేసిందన్నారు. అట్టి నిధులను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకుండా జాప్యం చేస్తుందని, వెంటనే త్వరితగతిన అట్టి నిధులను వెంటనే విడుదల చేసి, ఎంపికైన లబ్దిదారులకు న్యాయం చేయాలన్నారు. దళితులకు న్యాయం జరుగకుంటే దళితుల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సమితి జిల్లా ఉపాధ్యక్షులు నౌర్ల సంపత్ మహరాజ్, ఉపాధ్యక్షులు వేమునూరి జక్కయ్య, ప్రధాన కార్యదర్శి పులి రామన్న, సహాయ కార్యదర్శి చకినారపు చందు, మహిళ విభాగం అధ్యక్షులు మందపల్లి మమత, కాటారం మండల అధ్యక్షుడు బొద్దు రాజబాబు, సీనియర్ నాయకులు చిట్యాల సమ్మయ్య, మంతెన సమ్మయ్య, లింగాల రామన్న, మెరుగు లక్ష్మణ్, మంద సమ్మయ్య, నిట్టూరి సురేష్, చేకూర్తి శ్రీనివాస్, అయిల్ల సమ్మయ్య, గుణవంతు, దీకొండ మల్లేష్, రజాకార్, రవి, పేట అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట యూత్ కన్వీనర్ పరామర్శ

*దుగ్గొండి, జూన్ 23, ప్రభాతవార్త*

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ఆదివారం పరిమర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కందిపల్లి శంకర్, బండారి రాము, మహేందర్, జంగా రంగారెడ్డి, మట్ట సదయ్య, నర్ర రమణా రెడ్డి, ఒరుగంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## రాష్ట్ర స్థాయి సెమినార్‌కు హాజరైన న్యాయవాదులు

*భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త*



ది బార్ కౌన్సిల్ ఆఫ్ ద తెలంగాణ స్టేట్, తెలంగాణ స్టేట్ జ్యుడిషియల్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి న్యాయవాదులు హాజరయ్యారు. తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమి బండ్లగూడలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్యాదీనీయం 2023 చట్లాపై ఈనెల 22, 23 తేదీలలో రెండు రోజులలో నిర్వహించిన వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాజరు కావటానికి అవకాశం కల్పించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కునూరి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్‌లకు న్యాయవాదుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా రెండు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్‌కు భూపాలపల్లి నుండి న్యాయవాదులు ఎండి రఫీ, కేరవేణి చిరంజీవి, మంగళపల్లి రాజ్‌కుమార్, ఆరెల్లి వెంకటస్వామి, రేపాల సంతోష్‌లు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేస్తే అడ్డుకుంటాం

*భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త*



కేంద్రంలోని మోడి ప్రభుత్వం దేశంలోని బొగ్గు గనులను ప్రవేటీకరణ చేయటంలో భాగంగా వేలం వేస్తే అడ్డుకుంటామని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేయటం కోసం ప్రయత్నాలు చేయగా ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం మల్లు భట్టివిక్రమార్క కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవటం జరిగిందని, ఈ క్రమంలో వేలంను తాత్కాలికంగా వాయిదా వేయటం జరిగిందన్నారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి మాత్రమే కేటాయించాలని, తెలంగాణ రాష్ట్రం విషయంలో చిత్తశుద్ది ఉంటే బీజేపి ప్రభుత్వం అట్టి బ్లాకులను సింగరేణికి కేటాయించాలని కోరారు. లేని పక్షంలో బొగ్గు బ్లాకులను వేలం వేయటానికి మరో మారు ప్రయత్నం చేస్తే కాంగ్రెస్, ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కార్మిక నేత జనక్‌ప్రసాద్ ఆధ్వర్యంలో అడ్డుకోవటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు నరేడ్ల సంపత్, మంద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

### -ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,జూన్23,(ప్రభాతవార్త)

ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి నావంతు కృషిచేస్తానని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉమ్మడి తానంచర్ల శివారు మూలమర్రితండా గ్రామపంచాయతీలో ముత్యాలమ్మ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతోనే ఆలయ అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామ ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు గంగయ్య, రవి, రఘు, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప జ్యూవెలరీ షాప్‌లో చోరీ

### -3కేజిల వెండి ఆభరణాల చోరీ

మహబూబాబాద్,జూన్23,(ప్రభాతవార్త)





మున్సిపాలిటి పరిధిలోని రైల్వేస్టేషన్ సమీపంలో అయ్యప్ప జ్యూవెలరీషాప్‌లో చోరీ జరిగింది. ప్రధాన రహదారిపై నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో దుండగులు చోరికి పాల్పడడంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే స్థానిక రైల్వేస్టేషన్ ప్రక్కన ఉన్న అయ్యప్ప జ్యూవెలరీ షాపు యజమాని ఆర్.బన్సిలాల్ శనివారం సాయంత్రం 6గంటలకు షాపు తాళాలు వేసి బెస్తబజార్‌లోని తన ఇంటికి వెళ్లాడు. ఆదివారం సాయంత్రం 4గంటలకు వచ్చి షాపు తీసే సరికి షోకేస్‌లో ఉన్న వెండి ఆభరణాలు కనిపించకపోయే సరికి అనుమానం వచ్చి మొత్తం పరిశీలించగా ప్రక్క గదిలోని ఇంటిపైభాగంలో పెంకులు తీసి ఉన్నాయి. దీంతో షాప్ మొత్తం పరిశీలించగా 3కేజిల వెండి ఆభరణాలు చోరికి గురయ్యాయని వాటి విలువ సుమారు 2.55లక్షల అని షాప్ యజమాని తెలిపారు. ఇంటి వెనుక రైల్వే ట్రాక్ ఉండడంతో ట్రాక్‌నుండి ఇంటిపైకి వచ్చినట్లు షాప్ యజమాని అనుమానం వ్యక్తం చేశారు. గదిలో ఉన్న సెల్‌ఫోన్ దుండగులదే కావొచ్చని అనుమానం వ్యక్తం చేశాడు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్‌టీంతో పింగర్ ప్రింట్స్‌ను రిశీలిస్తున్నారు. షాపు చోరికి గురైందని గమనించి పోలీసులకు పిర్యాదు చేయగా టౌన్ ఎ ఐ పెండ్యాల దేవేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్ట్‌క్రాఫ్ట్ పిఈటిల నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్23,(ప్రభాతవార్త)

జిల్లాలోని ఆర్ట్ క్రాఫ్ట్ పిఈటి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన సంఘం అధ్యక్షునిగా వంగాల ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కొత్త శ్రీనివాసులు, కె.హేమ, కోశాధికారిగా అమరేష్, ప్రధాన కార్యదర్శులు, సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు.



# కాంగ్రెస్‌పార్టీ కన్నతల్లిలాంటిది

### -ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ

### -కాంగ్రెస్ పార్టీ అన్నమాట నిలబెట్టుకుంటుంది

### -బిఆర్ఎస్ ప్రభుత్వం ఖాజానాను లూటి చేసింది

### -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్,జూన్23,(ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ కన్నతల్లిలాంటిదని మాటిస్తే ఆరు నూరైనా నిలబెట్టుకొని తీరుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫిని క్యాబినెట్‌లో ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఆగస్టు 15లోపు రుణమాఫిని 11డిసెంబర్2018 నుండి 9డిసెంబర్ 2023 మధ్యలో తీసుకున్న రుణాలను రూ.2లక్షల వరకు మాఫి చేయనున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఖాజానాను లూటిచేసిందని తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ అన్ని పరికరాల మీద సబ్సిడిలను ఎత్తివేసి ఏకరానికి 10వేలు ఇచ్చామని చెప్పుకుంటున్న గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని ధ్వజమెత్తారు. రైతులకు అన్ని పంటలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కట్టి పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా కృషిచేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఇప్పటికే ఐదు గ్యారెంటిలను అమలు చేశామన్నారు. 35వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. అంతేగాకుండా మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగాలను భర్తీచేస్తామన్నారు. రాష్ట్రంలో త్వరలోనే 2లక్షల ఉద్యోగాలను భర్తీచేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఎన్నికల కోడ్ రావడంతో కేవలం మూడు నెలలే ప్రభుత్వం పనిదినాలుగా పనిచేసిందని ఈ మూడు నెలల్లోనే ఇచ్చిన హామిలన్ని నెరవేర్చామన్నారు. రాష్ట్రంలో పార్టీలకతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో చుక్కల ఉదయ్‌చందర్,బెల్లంకొండ శ్రీనివాస్, లక్ష్మినారాయణ, సురేష్‌నాయుడు, చెలమల నారాయణ, వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, వెంకటనారాయణ, లకావత్ పద్మ, భూక్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కమ్మ సేవ సంఘం నాయకులు

సంగెం, జూన్ 23, (ప్రభాతవార్త)

వరంగల్ జిల్లా కమ్మ సేవ వర్గానికి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా సంగెం మండల గాంధీనగర్ గ్రామానికి చెందిన రావిపాటి వెంకటేశ్వరరావు, సభ్యులు అందరు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# క్రీడా పాఠశాలలో అభ్యర్థుల ఎంపిక

మరిపెడ,జూన్23,(ప్రభాతవార్త)

హైద్రాబాద్‌లోని అకింపేట పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి భూక్యా పూల్‌చంద్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ క్రీడా అధికార సంస్థ హైద్రాబాద్ వారి ఆదేశానుసారం ఈ ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు. 2024-25విద్యా సంవత్సరానికి నాలుగో తరగతిలో చదివేందుకు ఎంపిక ఉంటుందన్నారు. విద్యార్థులు 01-09-2015 నుండి 31-08-2016మధ్య జన్మించిన బాలబాలికలు అర్హులన్నారు. ఈ నెల 25న మరిపెడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉదయం 10గంటలకు క్రీడా ప్రాంగాణంలో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారిని ఈ నెల 29న మహబూబాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగే క్రీడలకు పంపించడం జరుగుతుందన్నారు. ఇందులో అర్హత సాధించిన 20మంది బాలురు, 20మంది బాలికలను జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. క్రీడలపై మక్కువ ఉన్న బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భావ సభకు తరలిరావాలి

### -ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్23,(ప్రభాతవార్త)



ఎల్‌హెచ్‌పిఎస్ 27వ ఆవిర్భావ సభ జూలై 1న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జరుగుతుందని ఈ సభకు ప్రజలు అత్యధికంగా హాజరుకావాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు మున్సిపాలిటి పరిధిలోని ఏటిగడ్డతండా, కంకరమిల్లుతండా, సుందరయ్యనగర్‌లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు దేశంలోనే 18రాష్ట్రాల గిరిజన ప్రతినిధులు హాజరవుతున్నారని ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కలతో పాటు రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నారని తెలిపారు. దేశంలో లంబాడబాషను మాట్లాడేవారు దాదాపు 16కోట్ల మంది గిరిజనులు ఉన్నారని లంబాడబాషను అధికార భాషగా గుర్తించాలని ఈ సభలో తీర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట బోడ సెవియానాయక్, రాములునాయక్, శంకర్‌నాయక్, సుక్కి, ఆకలి, సోనా, హచ్చాలి, మహిళలు ఉన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

తరిగొప్పుల, జూన్ 23 (ప్రభాతవార్త) :



జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతన్నలకు ఇచ్చిన మాట నెరవేర్చిన సందర్భంగా రైతు రుణమాఫీపై శనివారం క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసి 47లక్షల మంది రైతన్నలకు 31వేల కోట్లు రుణమాఫీ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి తరిగొప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సిరిగిరి దాసు, మండల బీసీసెల్ అధ్యక్షుడు మంద చంద్రయ్య, ఎర్రవెల్లి పోషయ్య, యండి.యాకూబ్, శెట్టి సదయ్య, యూత్ అధ్యక్షుడు అర్జుల అరుణ్‌రెడ్డి, గాదెపాక శ్రీనివాస్, చెన్నూరి మహేందర్, కాత పౌలు, దామెర మైఖేల్, ఎర్ర సిద్దులు, గోరంతల వీరన్న, నామ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ పద్ధతిలో మున్నూరుకాపు సంఘం ఎన్నిక

నెల్లికుదురు, జూన్ 23, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో నెల్లికుదురు గ్రామ మున్నూరుకాపు సంఘం ఎన్నికను బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఆదివారం ఎన్నుకున్నట్లు మున్నూరుకాపు సంఘం మండల శాఖ అధ్యక్షులు నలుగు హన్మంతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నెల్లికుదురులోని ముత్యాలమ్మతల్లి ఆవరణలో మున్నూరుకాపు సంఘం ఎన్నికకు సంబందించిన బ్యాలెట్ బాక్సును ఏర్పాటు చేశామని,గ్రామశాఖ అధ్యక్షులుగా నిలపడటానికి హోరాహోరిగా పోటీ నెలకొనగా మొదట 9మంది అభ్యర్థులు బరిలో నిలువగా,విత్‌డ్రాల్ 5 అభ్యర్థులు ఉపసంహరించుకోగా,మిగితా 4గురు అభ్యర్థులు పోటీలో ఉండటంతో బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఓటింగ్ చేయగా ఓటింగ్‌లో మున్నూరుకాపు సంఘం సభ్యులు 127మంది ఓటింగ్‌లో పాల్గొనగా మెజారిటీ ఓట్లు ఆకుల వెంకన్నకు అతదువరి పులి సంపత్‌కు,నల్ల కేశవులుకు,నలుగు వెంకన్నకు రావడంతో గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా ఆకుల వెంకన్న ఎన్నుకున్న అనంతరం మిగితా పదవుల్లో సంఘం ఉపాధ్యక్షులుగా మద్ది సత్తయ్య,వద్ది ముత్తయ్య,ప్రధాన కార్యదర్శిగా నలువు వీరేష్,కోశాధికారిగా ఎనపోతుల ప్రభాకర్, సహాయ కార్యదర్శులుగా పులి మురళి, బిట్ల సుమన్‌లతోపాటు కార్యవర్గ సభ్యులుగా నల్ల కేశవులు,నల్లబెల్లి రవి,నలుగు బ్రహ్మయ్య, నల్ల రమేష్,బొమ్మరాతి వెంకన్న, మద్ది క్రిష్ణమూర్తిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విగ్రహా ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే

ఇనుగుర్తి, జూన్ 23, (ప్రభాతవార్త)



మండలంలోని చిన్ననాగారం ఎంపిటీసి గుగులోతు లక్ష్మన్‌నాయక్ మృతి చెందగా, మొదటి సంవత్సరికాన్ని పురస్కరించుకుని స్వంత వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మృతుని కుటుంబ సభ్యులు నీలాబాయి,కూతురు ఇందిరా ప్రియదర్శిని, కుమారుడు నితిన్‌కుమార్‌లతో ఆదివారం ఆవిష్కరించారు.అనంతరం గ్రామానికి చెందిన సీనియర్ జిపి సిబ్బంది తూర్ల మల్లయ్య ఇటీవల మృతిచెందగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్,మాజీ ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్,నాయకులు బైరు కోండయ్య,భూక్య బాలాజీ,బైరు భద్రయ్య,చెడుపాక యాకుబ్,సురేష్,హరిప్రసాద్,గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి, జూన్ 23, (ప్రభాతవార్త)



మండలం కేంద్రంలో మాజీ ఎంపిటీసి దీకొండ ఐలయ్య ఇటీవల మృతిచెందగా,వారి కుటుంబ సభ్యులు ప్రభాకర్,సతీష్,సరితలను గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం సభ్యులు మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. సంఘం అధ్యక్షులు కూటికంటి మధు, ఉపాధ్యక్షులు గండు అజయ్,ప్రధాన కార్యదర్శి అశోక్,కోశాధికారి వేముల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కిరణ్‌లతోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

చిన్నగూడూరు,జూన్23,(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతంగానికి ఏకకాలంలో రు.2లక్షల రుణమాఫి చేయుటకు క్యాబినెట్ ఆమోదం చేయడంతో తెలంగాణ రాష్ట్ర రైతాంగం సంతోషం వ్యక్తం చేశారు. మండలకేంద్రంతో పాటు ఉగ్గంపల్లి, విస్సంపల్లి గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలపార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి

చెన్నారావుపేట, జూన్ 23, (ప్రభాతవార్త)



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల పక్షపాతిలాగానే ఉంటుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగ రైతు రుణమాఫీ ఏకకాలంలో రూపాయలు రెండు లక్షల మాఫీ చేస్తామని చెప్పడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నాడు దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి తొలిసారిగా రైతు రుణమాఫీ చేశాడన్నారు.అలాంటిది ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులను తెలంగాణ ప్రజలను మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట తప్పక మడమ తిప్పక ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు అమలు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, ఉపాధ్యక్షులు భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరీష్, శ్రావణ్‌కుమార్, బొంత శ్రీను, వీరయ్య, విజేందర్, నాని పాల్గొన్నారు.

## యోగాతో శారీరక ఆరోగ్యం పదిలం

పరకాల, జూన్ 23, (ప్రభాతవార్త)



యోగాతో శారీరక ఉల్లాసం, ధ్యానంతో మానసిక ఉల్లాసం లభిస్తుందని యోగ గురువు కోలుగూరి రాజేశ్వర్ రావు సూచించారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఆర్‌ఆర్ గార్డెన్‌లో ఎల్ఐసీ ఏజెంట్లు యోగా గురువు రాజేశ్వర్ రావును సన్మానించారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ యోగాసనాలు నిత్యం చేయడం ద్వారా ఆరోగ్యవంతంగా మెలగవచ్చని అన్నారు.మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి యోగా,ధ్యానం ఎంతో దోహదపడుతాయని అన్నారు.నిత్యం యోగా చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళన, నిరాశ, భయం, ఇతర ఆరోగ్య రుగ్మతలను విజయవంతంగా జయించవచ్చునని అన్నారు.ఊబకాయం, గుండె జబ్బులు, కాలేయ సమస్యలు కూడా యోగాతో దరిచేరవని వెల్లడించారు.షుగర్ వ్యాధితో బాధపడే వారు నిత్యం యోగా చేస్తే షుగరన లేవల్స్ స్థిరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎర్రగుంట మైసమ్మకు వనభోజనాలు

ఇనుగుర్తి, జూన్ 23, (ప్రభాతవార్త)



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ప్రతి ఏడు అనవాయితీగా ఆరుద్ర కార్తీలో మహిమాన్వీత తల్లి ఎర్రగుంట మైసమ్మ వనభోజనాలకు ఆదివారం గ్రామప్రజలు ఆనందోత్సవాలతో నెత్తిన గంపను,గంపలో వనభోజన సామానుతో తరలివెళ్ళి తల్లికి మొక్కులు చెల్లించి వనభోజన కార్యక్రమం నిర్వహించారు.

## మండలస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపిక

చిన్నగూడూరు,జూన్23,(ప్రభాతవార్త)

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైద్రాబాద్ వారి ఆదేశానుసారం 2024-25 సంవత్సరానికి గాను హకింపేట్ స్పోర్ట్స్ స్కూల్లో నాల్గవ తరగతి ప్రవేశాల కొరకు ఈ నెల 25న మండలస్థాయి క్రీడోత్సవాలను మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పూల్‌చంద్ తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనే బాలబాలికలు 2015-16మధ్య జన్మించి 3వ తరగతి ఉత్తీర్ణత సాదించి ఉండాలన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 29న మహబూబాబాద్‌లోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అంతర్జాతీయ వితంతుల దినోత్సవం

చిన్నగూడూరు,జూన్23,(ప్రభాతవార్త)




మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతు దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ సమాజంలో వితంతుల పట్ల వివక్షను రూపుమాపి సమాజంలో వారికి గౌరవం ఇవ్వాలని వారిపట్ల ఉన్న మూడ నమ్మకాలను తరిమికొట్టాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉగ్గంపల్లి ఎంపిటీసి భర్తపురం ఉదయమ్మ, జుజ్జూరి ఉపేంద్ర, డొంకని ఉపేంద్ర, వరలక్ష్మి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారొత్సవంలో పాల్గొనడం అనందంగా ఉంది

నెల్లికుదురు, జూన్ 23, (ప్రభాతవార్త)



మానుకోట లోకసభ నియోజకవర్గం అభ్యర్థిగా గెలిచిన పోరిక బలరాంనాయక్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంనకు తనకు ఆహ్వానం పంపిన ఎంపి బలరాంనాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మృదు స్వభావి,పేదల పక్షపాతి,సబ్బండ వర్గాల ఆశాజ్యోతి ఎంపిగా బలరాం నాయక్ పార్లమెంట్‌లో చేయబోతున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాను డిల్లికి వెల్తుండడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మీడియా వాస్తవాలు రాయాలి

## -కేయూ దూర విద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూర విద్య కేంద్రంలోని జర్నలిజం(రెగ్యూలర్) విభాగంలో 2022-2024 విదాయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగం అధిపతి డా.సంగాని మల్లేశ్వర్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్లుగా రాయాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్‌లో పాటు, స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్‌తో పాటు, దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించుకునేలా సంబంధిత దూరవిద్య కేంద్రం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకొని జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డు చేయడంతో పాటు ఎడిటింగ్ చేయడంతో పాటు, మీడియాలో వచ్చే వార్తలను కూడా రికార్డు చేసి ఎడిటింగ్ చేయడంతో పాటు, మీడియాలో వచ్చే వార్తలను కూడా రికార్డు చేసి ఎడిటింగ్ చేసేటువంటి ప్రక్రియలో మెలకువలను నేర్చుకోవాలన్నారు. ఈదేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణామాలను ఆకలింపు చేసుకొని వాస్తవాల ప్రతిపాదికన వార్తలు రావాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పనిచేయాలని ఆచార్య రామచంద్రం అన్నారు. కేయూ, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంత మంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని కొన్ని మీడియా సంస్థలు పెట్టుబడికి కట్టు కథలు వార్తలు రాస్తున్నాయని నిశితంగా విమర్శించారు. జర్నలిజం కోర్సు ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని సమాజం పట్ల జర్నలిస్టుల నిశిత దృష్టి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని ప్రతి సంవత్సరం 15 మంది విదార్థులకు ప్లేస్‌మెంట్ లభి స్తుందని కాకతీయ విశ్వ విదాలయం జర్నలిజం విదా ర్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్ ఉండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ చెప్పారు. రెగ్యూలర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మీషన్లు పెరిగాయన్నారు. దూరవిద్యా కేంద్రం ఆధీనంలో ఉన్న మీడియా యూనిట్, స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్, గ్రంథాలయాలను జర్నలిజం రెగ్యూలర్ విద్యార్థులు వినియోగించేలా అనుమతి ఇచ్చినందుకు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహరాములు, డాక్టర్ డి.శ్రీకాంత్‌యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూర విద్య కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థినాయకులు సురేష్, మాసాని శివకృష్ణ, అన్నపూర్ణతో పాటు మొదటి రెండవ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రైలు కింద పడి ఆత్మహత్య

కేసముద్రం, జూన్ 23, ప్రభాతవార్త


కేసముద్రం పట్టణంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన కొంగరి సునిల్ (34) ఆదివారం కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వరంగల్ రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సునిల్ కేసముద్రం-ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య డౌన్‌లైన్‌పై (కిమీ నం. 420/20-22) రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా సునిల్ వ్యక్తిగత కారణాల నేపథ్యంలో కృష్ణాఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని, అతని వద్ద లభించిన ఆధారాలను బట్టి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, మృతదేహాన్ని మానుకోట ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరచామని రైల్వే పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ జి సుదర్శన్ తెలిపారు.



## పర్యావరణాన్ని పరిరక్షించాలి

కేసముద్రం రూరల్, జూన్ 23, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని బిజెపి ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో ఆదివారం మండల ంలోని కోరుకొండపల్లి గ్రామంలో మొక్కలు నాటడం జరిగింద న్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాద్యతను కూడా తీసుకోవాలన్నారు.



## లక్షే లక్ష్యం వ్యాసరచన పోటీల్లో వరంగల్-I డిపో ఉద్యోగుల పిల్లలకు బహుమతులు

ప్రభాతవార్త-బాలసముద్రం:



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపోలో శనివారం రోజున లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా టీజిఎస్ఆర్‌టిసికి అధిక ఆదాయ మార్గాలు-లక్షే లక్ష్యం-టీజీఎస్ఆర్టీసి ఉద్యోగుల కర్తవ్యం-వారి కుటుంబ సభ్యుల పాత్ర-సహకారం అనే వ్యాసరచన పోటీ ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు నిర్వహించి శనివారం వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు శనివారం వరంగల్-1 డిపో ప్రాంగణంలో వై.సతీసన హనుమకొండ సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు ప్రశంసా పత్రాలను అందించి వారిని అభినందించారు.మనుమకొండ సీఐతో పాటు డిప్యూటీ రీజినల్ మేనేజ్(మెకానికల్) జి.మాధవ రావు, మొహమ్మద్ నోమాన్ ఫవాజ్, అంజలి, ఫణీంద్ర, రష్మిక, శ్రీమయి, రిత్విక్, ఉద్యోగస్తుల పిల్లలకు అవార్డులు మరియు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.ఎస్ఎస్‌సి,ఇంటర్మీడియట్ మరియు జేఈఈ మెయిన్స్‌లో అత్యధిక మార్కులు సాధించిన పద్మ, శ్రావ్య, శ్రీవర్ష, నవ నేస్తం, సాయి సృజ, అభినోమిత్ర, ఉద్యోగుల పిల్లలను సన్మానించారు.సిబ్బంది పిల్లలు వశ్రీ నృత్య ప్రదర్శన మరియు ఉద్యోగులు సాంబయ్య వారి కళాబృందము సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు టార్గెట్ లక్ష్య లక్ష్యంను సాధించి వరంగల్ వన్ డిపోను లాభాల బాటలో నడిపించుటకు ఉద్యోగులు కృషి చేయావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజనల్ మేనేజర్ (మెకానికల్) జీ.మాధవరావు, డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ టి.శ్రీనివాసులు, ట్రాఫిక్ సిహెచ్.సంతోష్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

### -ధరలను నియంత్రణకై 26న జిల్లా



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పెరిగిన ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డిజిల్, గ్యాస్ దరలు పెరిగి సామాన్యులకు మోయలేని భారంగా మారిందని అన్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు కూడా అకాశాన్నంటాయని, టమాట, పచ్చిమిర్చి, కిలో రూ. 100కు చేరుకున్నాయని అన్నారు. ఉల్లిగడ్డ కిలో రూ. 50కి చేరుకుందని, గడిచిన వారం పది రోజుల్లోనే ధరలు అమాంతం పెరిగినా కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టం లేదని అన్నారు. పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, నకీర్త ఓదేలు, బాషబోయిన సంతోష్,, వేల్పుల సారంగపాణి, జక్కు రాజుగౌడ్, కొట్టెపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, సారమల్ల దీనా, కామెర వెంకటరమణ, ఇల్లందుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# డా.శ్యామాప్రసాద్ ముఖర్జీ కలను నెరవేర్చాలి

## -బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మరెడ్డి

ప్రభాతవార్త- సుబేదారి:

ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూ కశ్మీర్‌కు ఉన్న స్వయం ప్రతిపత్తి తొలగించి సమైక్య భారత్ సాధించి డా.శ్యామాప్రసాద్ ముఖర్జీ కలను ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోదీ నెరవేర్చి వారికి అసలైన నివాళి అర్పించారు. బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి అన్నారు. హనుమకొండ హంటర్‌రోడ్డు దీన్ దయాళ్‌నగర్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో డా.శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ ఆధ్వర్యంలో మలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక్‌దేశ్‌మే దోనిషాస్, దో ప్రధాష్, దో విధాస్, సహి చెలేగే నహీ చెలేగా' అనే నినాదంతో దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహానేత డా.శ్యామప్రసాద్ ముఖర్జీ అని దేశంలో జాతీయ వాద రాజకీయానికి ఆ మహనీయుని అంకురార్పననే ఇవ్వాల బిజెపి రూపంలో మహావృక్షంగా విస్తరించడం మన ప్రత్యక్షంగా చూస్తున్నాం అని, ఆర్టికల్ 370 రద్దు చేసి జమ్ము కాశ్మీర్‌ను భారతదేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత, వారి కల నెరవేరిన సందర్భం ఇది అని, ఈ సందర్భంగా మహనీయుని గుర్తుచేసుకుందాం అని, దేశం కోసం దర్మం కసం అనునిత్యం తప్పించి, ఒక దేశంలో రెండు విధానాలు ఉడకూడదని చెప్పిన సాహసి డా.శ్యామప్రసాద్ ముఖర్జీ అని వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి సమస్సుమాంజలులు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి, జల్లా నాయకులు జువ్వడి నరింగరావు, పాషికంటి రాజేంద్రప్రసాద్, గాదె రాంబాబు, మాలోతు నానునాయక్, చల్లా జైపాల్‌రెడ్డి, ఆకుల శ్రీకాంత్, కొండం రవీందర్‌రెడ్డి, గందసిరి శ్రీకాంత్, కళ్యాణ్, ప్రసాద్, సంపత్‌రెడ్డి, సొంటిరెడ్డి అరణ్యారెడ్డి, నిరంజన్, పిట్ట భరత్, వెంకటేష్, శ్యాం సుందర్, శ్రీకాంత్, తిరుపతి, ఉష, మంజుల రెడ్డి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్య పూర్‌లో అంబేద్కర్ ఆవిష్కరణ సభ





- రాజ్యాంగంపైన మతాన్ని గెలువనివ్వద్దు - త్వరలోనే మెగా డీఎస్సీ: మంత్రి పొన్నం
- బీసీకి సీఎం అవకాశం వస్తే మొదటి వ్యక్తి పొన్నం: జెడ్పీ చైర్మన్ సుధీర్

**భీమదేవరలపల్లి ప్రభాతవార్త:** రాజ్యాంగంపైన మతాన్ని గెలువనివ్వద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మాణిక్యాపూర్ అంబేద్కర్ సంఘం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆలోచన విధానాలు ఒడ్డబెట్టిన వ్యక్తినని అన్నారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని, రాజ్యాంగ రక్షణకు పోరాడుతున్న వారికి హృదయపూర్వక నమస్కారాలు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలను ఆధునికరించేందుకు రూ.1100 కోట్ల నిధులు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందేలా చూసామని, త్వరలోనే మెగా డీఎస్సీ వెల్లడిస్తామని అన్నారు. ప్రైవేట్ పాఠశాల ఫీజు నియంత్రణ కోసం మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబుతో విధి విధానాలను రూపొందిస్తున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉండి ఉన్నత వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వానికి చెల్లించే ఫీజును నేను భరిస్తానని అంబేద్కర్ విగ్రహవిష్కరణ గుర్తుగా ప్రకటిస్తున్న ఉన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కార్యాచరణలో భాగంగా నిరుద్యోగులకు ప్రైవేట్ ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ఆవిష్కరణ సభలో హాజరైన హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారానే రాజకీయ విద్య భవిష్యత్తు కల్పిస్తుందని, తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగం ద్వారా బీసీలకు సీఎం పదవి అవకాశం వస్తే మొదటి వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. ప్రజా గాయకుడు సోమన్న, రేజర్ల రాజేష్ తమ ఆటపాట మాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, వైస్ ఎంపీపీ ఎజ్రా, అంబేద్కర్ సంఘ నాయకులు దేగల సారయ్య, చెప్యాలా ప్రభాకర్, మణిక్యపూర్, గాంధీనగర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, సభ్యులు, మహిళలు, యువతులు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్



**వెంకటాపూర్, జూన్ 23, ప్రభాతవార్త:** యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్‌లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ రామప్ప శిల్ప కళ అద్భుతమని అన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజాపాలన దరఖాస్తుల సవరణ ప్రారంభం

**పోచమ్మ మైదాన్, జూన్ 23, ప్రభాతవార్త:** గతంలో నిర్వహించిన ప్రజా పాలన అర్జీల సవరణలు మళ్లీ ప్రారంభం అయ్యాయి. గ్రేటర్ వరంగల్‌కు చెందిన 11 ఈ– సేవా కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న కొంతమందికి గ్యాస్ సిలిండర్ తగ్గింపు, జీరో కరెంట్ బిల్లు లబ్ది కూరని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అర్జీదారులు తగిన పత్రాలతో వస్తే వెంటనే సవరించేందుకు కంప్యూటర్ ఆపరేటర్లకు లాగిన్లు కేటాయించారు. ఈ సందర్భంగా అర్హత ఉండి జీరో కరెంట్ బిల్లు పొందని వారు ప్రజాపాలన దరఖాస్తుల్లో నమోదు చేసిన సెల్‌ఫోను నెంబర్, పాత కరెంట్ బిల్లుతో రావాలని బల్దియా అధికారులు కోరారు. గ్యాస్ తగ్గింపు అందని లబ్దిదారులు వినియోగదారుని 16, 17 డిజిట్ నబర్ల వివరాలతో రావాలని సూచిస్తున్నారు. నగరంలోని 66 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 1.05 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వివరాలు అంతర్జాలంలో నమోదు చేసేపుడు తప్పులు దొర్లాయి. దీని వలన ల15–20 వేల మంది అర్హులకు జీరో కరెంట్ బిల్లు, గ్యాస్ తగ్గింపు వర్తించడం లేదు. ఈ నేపథ్యంలో సరైన వివరాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది.

**కేంద్రాల వివరాలు:** వరంగల్ ప్రాంతంలోని బల్దియా ప్రధాన కార్యాలయం, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, ఉర్సు సిఆర్‌సి భవనం, శివనగర్, వరంగల్, ప్రధాన తంతితపాలా కేంద్రం, పోచమ్మ మైదాన్, హన్మకొండ ప్రాంతంలో అశోక్ టాకీస్ఎదురుగా, నక్కలగుట్ట, సుబేదారి, కాజీపేట సర్కిల్ కార్యాలయం, నయీం నగర్ వార్డు కార్యాలయం, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయి.

# బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలపై ప్రభుత్వం ఫోకస్





- ఆశ్రమ పాఠశాలలను పరిశీలిస్తున్న పీఓ - స్పెషలాఫీసర్ శ్రీదేవి, ఏటీడబ్ల్యూఓ దేశీరామ్

**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అభ్యున్నతిపై ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు జరిగాక అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి పాఠశాలలకు సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేసి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12 లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. ప్రభుత్వం ఆదేశాను సారం ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. అందులో భాగంగానే ములుగు జిల్లాలో ఉన్న ఎస్టీ బాలుర, బాలికల హాస్టల్ లో సౌకర్యాలపై గత కొద్ది రోజుల క్రితం పరిశీలించారు. ములుగు మండలంలోని ఎస్టీ బాలుర, బాలికల హాస్టల్, జగ్గన్నపేట ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు ను తనిఖీ చేశారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని రామాంజాపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలను ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి, ములుగు ప్రత్యేక అధికారి ఏఈ శ్రీదేవి, సహాయ గిరిజనాభివృద్ధి అధికారి దేశీరాం తో కలిసి సందర్శించారు. విద్యా సంస్థల ప్రారంభాన్ని పరిగణలోకి తీసుకొని సౌకర్యాల కల్పనపై నిశితంగా పరిశీలించారు. ప్రధానంగా ఆశ్రమ పాఠశాలలో లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు మరియు ఏదైనా ఎలక్ట్రికల్ పనులు ఉంటే మరమ్మతులు, కిచెన్ షెడ్‌ల మరమ్మతు, వరండా వెంట ప్యాచ్ వర్క్, ర్యాంపులు మరియు మరుగు దొడ్ల యొక్క ప్లంబింగ్ పనులు, లీకేజీలు ఉంటే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పారిశుద్యం, డీవీడింగ్, ఏదైనా నిర్మాణ సామాగ్రిని తొలగించడం, ఆట స్థలం మరియు పాఠశాల ప్రవేశాన్ని చదును చేయడం వంటి పనులు చేపట్టాలని ఐటిడిఏ పీఓ, స్పెషలాఫీసర్, ఏటిడబ్ల్యూఓ లు ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# వరంగల్ రైతు డిక్లరేషన్ హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్

- సంబరాల్లో తెలంగాణ రైతాంగం

**రాయపర్తి ప్రభాతవార్త:** రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లతో రాష్ట్రంలోని రైతులందరికీ ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతగా రైతు సంఘాల నాయకులు, రైతు కూలీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, బాణసంచా కాల్చి, రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, భూక్య సమ్మయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఉగా మునిత తదితరులు పాల్గొన్నారు.



## నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

**జిడబ్ల్యుఎంసి కమిషనర్**



**పోచమ్మ మైదాన్, జూన్ 23, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుకమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.